www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
మంగళవారం 10 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 14 , పేజీలు : 12 వెల:రూ.5/-



జియోసైన్సెస్ లో భవిష్యత్తు గమనానికి

## భారత్ బాటలు

హైదరాబాద్ లోని జీఎస్ఐలో 'నెక్ట్స్ జనరేషన్ జియోఫిజిక్స్ 2025' సదస్సును ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

### శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం

### అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం

### అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సిఎం





**హైదరాబాద్,జూన్9( వెలుతురు):** మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్,

# చురుగ్గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

- లబ్ధిదారులే నిర్మాణకర్తలు
- ఇప్పటి వరకు రూ.99 కోట్లు చెల్లింపులు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**హైదరాబాద్ వెలుతురు 09:** పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని వి పైలట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని గృహ ప్రవేశాలకు కూడా సిద్ధమవుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈనెల 2వ తేదీ నుంచి ఈ రోజు వరకు ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 22.64 కోట్ల రూపాయిలను విడుదల చేసినట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల



# గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- నాటేందుకు సిద్ధంగా 40 లక్షల తాటి మొక్కలు
- అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్
- ఖమ్మంలో గౌడకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో పొన్నం
- హాజరైన మంత్రులు భట్టి తదితరులు



**ఖమ్మం,జూన్9( వెలుతురు):** గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి



**హైదరాబాద్,జూన్9( వెలుతురు):** మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర

## మోదీ11 ఏళ్ల పాలన స్వర్ణయుగం

- ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట
- స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది
- మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్9( వెలుతురు):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది



# చెలరేగిన మావోయిస్టులు

- మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం
- ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

## శరవేగంగా రహదారుల నిర్మాణం

- జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి
- రహదారుల నిర్మాణంపై సమీక్షలో సిఎం చంద్రబాబు



## అరాచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన



- జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం
- చర్చలో వక్తల అభిప్రాయాలకు యాంకర్‌కు సంబంధం లేదు
- వైకాపా అధినేత జగన్ తీవ్ర విమర్శలు

**అమరావతి,జూన్9( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని పేర్కొన్నారు.రాజధాని అమరావతిలోని మహిళలను కించపరిచిన నేపథ్యంలో సాక్షి ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్

# రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం

- అమృత్ 1, అమృత్ 2 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- చొప్పదండిలో రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన
- స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేసిన బండి సంజయ్

*అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.*





**చొప్పదండి వెలుతురు జూన్ 09:** సోమవారం రోజున చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే... చొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు ఈరోజు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. 2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద (2015-16 నుండి 2019-20 వరకు) కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు

(మొదటి పేజీ తరువాయి..)

## మోదీ11 ఏళ్ల పాలన స్వర్ణయుగం

పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశం లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగాలకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

## చెలరేగిన మావోయిస్టులు

**రాయ్‌పూర్,జూన్9( వెలుతురు):**

వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. దోండ్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10న తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్కార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కొంటా-ఎర్రబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు. గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ- సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాం+-రతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మడ్వి హిడ్మా సొంత గ్రామం పువర్తి గ్రామ పటేల్ రామయ్యను శనివారం రాత్రి ఘోరంగా హత్య చేశారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు- తెలుస్తోంది. దాదాపు 15 మంది వచ్చిన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది. బస్తర్ డివిజన్‌లోని బస్తర్, బీజాపూర్, దంతెవాడ, కాంకేర్, కొండగావ్, నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయగలిగితే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేయొచ్చనే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి -టైగర్ రిజర్వులో పార్టీ కేంద్ర కమిటీ- సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

## శరవేగంగా రహదారుల నిర్మాణం

**అమరావతి,జూన్9( వెలుతురు):**

రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలని ఇసెం చంద్రబాబు అన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు- ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కి.మీ పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందిం చాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కి.మీ.పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ- అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి – గాజువాక, గాజులమండ్యం శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

## అరచకానికి కేరాఫ్‌గా మారిన బాబు పాలన

కొమ్మినేని శ్రీనివాస రావు అరెస్ట్ చేయడంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా.. ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు. సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారని గుర్తు చేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా?.. అవి ఇప్పటికీ కొనసాగడం లేదా? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారి కాదన్నారు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్ష సాధిస్తున్నారని చెప్పుకొచ్చారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే.. అందులో ఏడాది గడిచిపోయిందన్నారు. మిగిలిన నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండంటూ సీఎం చంద్రబాబుకు హితవు పలికారు.

## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

## జియోసైన్సెస్ లో భవిష్యత్తు గమనానికి భారత్ బాటలు

**హైదరాబాద్, వెలుతురు 09 జూన్ 2025:**

హైదరాబాద్ బండ్లగూడ-నాగోల్ లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ (జీఎస్ ఐటీఐటీఐ)లో 'నెక్ట్స్ జనరేషన్ జియోఫిజిక్స్ 2025: అన్ లాక్ ఎర్త్ హిడెన్ ట్రెజర్స్ ' సదస్సును కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి సోమవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణలో శాస్త్ర, సుస్థిరత, సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషించే కొత్త శకంలోకి భారత్ ప్రవేశిస్తోందని అన్నారు. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, విపత్తుల నివారణ వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి వినూత్న సాధనాలను అందించడం ద్వారా వికసిత భారత్ లక్ష్యాలను సాధించడంలో భూభౌతికశాస్త్రం పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ ఐ) తన 175వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సరైన సమయంలో ఈ సదస్సును నిర్వహించడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. సహజ వనరుల శాస్త్రీయ అన్వేషణలో భారత్ దీర్ఘకాలిక నిబద్ధతకు ఈ మైలురాయిని ఆయన ఒక నిదర్శనంగా అభివర్ణించారు. కొండచరియలు విరిగిపడడాన్ని ముందుగా సూచించే జాతీయ కేంద్రం ఏర్పాటు, విపత్తు సంసిద్ధతను మెరుగుపరచడానికి ఇటలీతో ఇటీవలి అవగాహన ఒప్పందం (ఎంఓయు) సహా భారత్ సాధించిన ప్రధాన పురోగతుల్ని శ్రీ కిషన్ రెడ్డి వివరించారు. పర్యవేక్షణ వ్యవస్థలను విస్తరించాలని, ముందస్తు హెచ్చరికలకు సంబంధించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ విద్య, పరిశోధనల్లో పెరుగుతున్న భారత్ ప్రాబల్యాన్ని మంత్రి ప్రస్తావించారు, క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2025 లో భారతీయ సంస్థల పెరుగుదల 318% ఉన్నట్టు పేర్కొన్నారు. ఐఐటీ సీట్లను రెట్టింపు చేయడం, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) ను ఏర్పాటు చేయడం సైన్స్ అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఉదాహరణలుగా ఆయన పేర్కొన్నారు. నిక్షిప్త ఖనిజ వనరులను అంచనా వేయడం, భూకంప సమాచారాన్ని మరింత కచ్చితత్వంతో వివరించడం సహా మెరుగైన అన్వేషణ కోసం కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని శ్రీ కిషన్ రెడ్డి జియో సైంటిస్టులను కోరారు. రూ.10,300 కోట్లతో చేపట్టిన ఇండియా ఏఐ మిషన్, రూ.6,000 కోట్లతో చేపట్టిన నేషనల్ క్వాంటమ్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల గురించి ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. కీలక ఖనిజాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను వివరిస్తూ, కృత్రిమ మేధ ఆధారిత, శుభ్రమైన, సమర్థవంతమైన అన్వేషణ పద్ధతుల ద్వారా లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడాన్ని బట్టి భారత ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం, విద్యాసంస్థలు , పరిశ్రమల మధ్య బలమైన భాగస్వామ్యాల కోసం సహకారం, సుస్థిరతతో పాటు నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం మినరల్ ఎక్స్ ప్లోరేషన్ హ్యాకథాన్ ను ఒక విజయవంతమైన నమూనాగా ఉదహరించారు. అలాగే స్థానిక సముదాయాలకు లాభదాయకంగా ఉండేలా, పర్యావరణాన్ని పరిరక్షించేలా బాధ్యతాయుతమైన గనుల తవ్వకం విధానాల ప్రాముఖ్యతను కూడా ఆయన స్పష్టం చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఈటల రాజేందర్ ప్రసంగిస్తూ, "జియోసైన్స్ ఒక మార్పు దశలోకి ప్రవేశిస్తోంది. ఇక్కడ సంప్రదాయ పద్ధతులు కృత్రిమ మేధ ఆధారిత అంచనా నమూనాలు, క్వాంటమ్ సెన్సింగ్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో కలిసి వనరుల అన్వేషణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వికసిత భారత్ నిర్మాణానికి దోహదం చేస్తాయి" అని అన్నారు. ఖనిజ భద్రత, పర్యావరణ సుస్థిరత, ప్రకృతి వైపరీత్యాల సన్నద్ధతకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడంలో జియోసైంటిఫిక్ పరిశోధన కీలక పాత్రను ఆయన వివరించారు. భూ ప్రమాదాల అంచనాలు, ఖనిజ అన్వేషణలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ ఐ) కృత్రిమ మేధను, మెషీన్ లెర్నింగ్ ను వినియోగించడాన్ని ప్రశంసించిన శ్రీ రాజేందర్, డేటా ఆధారిత అన్వేషణ, సుస్థిర వనరుల నిర్వహణలో భారత్ ప్రపంచ అగ్రగామి కాగలదనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. శ్రీ కిషన్ రెడ్డి అంతకుముందు శ్రీ ఈటల రాజేందర్ తో కలిసి, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) లో కొత్తగా ప్రవేశపెట్టిన రెండు హైడ్రోస్టాటిక్ డ్రిల్ రిగ్ లను ప్రారంభించారు, ఇది భారత్ భౌగోళిక శాస్త్ర సామర్థ్యాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అత్యాధునిక జియోఫిజికల్ టూల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అన్వేషణ నమూనాలతో ఏర్పాటు చేసిన నెక్ట్స్ జనరేషన్ జియోఫిజిక్స్ ఎక్స్ పో పెవిలియన్ ను కూడా శ్రీ కిషన్ రెడ్డి ప్రారంభించారు. కీలకమైన ఖనిజ వనరుల సుస్థిర అభివృద్ధి కోసం భారతదేశ దార్శనికతకు మద్దతు ఇచ్చే అగ్రగామి సాంకేతిక పరిజ్ఞాన నమూనాలపై లైవ్ ప్రదర్శనలను కూడా ఈ పెవిలియన్లో ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో భారత్ తో పాటు ఆస్ట్రేలియా, కెనడా, రష్యా, అమెరికా, పోలాండ్, మలేషియా, సింగపూర్ దేశాలకు చెందిన ప్రముఖ జియో సైంటిస్టులు, పరిశోధకులు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొంటున్నారు.. అధునాతన జియోఫిజికల్ టెక్నాలజీలు, ఏఐ/ఎంఎల్ ఇంటిగ్రేటెడ్ ఎక్స్ ప్లోరేషన్ మోడల్స్, హై రిజల్యూషన్ సబ్ సర్ఫేస్ ఇమేజింగ్, డేటా ఆధారిత ఖనిజ అన్వేషణ లక్ష్యాల నిర్దేశంపై సదస్సులో ప్రధానంగా చర్చిస్తున్నారు. జీఎస్ఐటీఐ మిషన్-5 (ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్ ఎస్.రవి, జీఎస్ఐ డైరెక్టర్ జనరల్ శ్రీ అసిత్ సాహా, జీఎస్ఐ (దక్షిణ ప్రాంతం) అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్.డి.పట్నాజే, సీనియర్ అధికారులు, అంతర్జాతీయ ప్రతినిధులు, ప్రముఖ భౌగోళిక శాస్త్ర నిపుణులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని లక్ష్మి నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు-ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టు-కకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని.. కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదు. హైదరాబాద్‌లో కొన్ని ఫంక్షన్ హాల్స్, అందులో అయ్యే ఖర్చులు చూస్తే.. పేదవాడి జీవితం మొత్తం నడుస్తుందని అనిపిస్తుంది. హిమాయత్ నగర్ గౌడ సంఘం కమ్యూనిటీ- హాల్ నిర్మించారు. నిజాంబాద్‌లో రెండున్నర ఎకరాల్లో కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత స్థానం ఇస్తుంది. కుల వ్యవస్థ లేనిదే దేశం లేదు, కుల వృత్తులు లేనిదే కూడా దేశం లేదు. అందుకే కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలి. గౌడ వృత్తి గొప్ప వృత్తిగా చెప్పుకోవాలి. ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. రేవంత్ రెడ్డి సీఎం, భట్టి విక్రమార్క డిప్యూటీ- సీఎం అయ్యారు అంటే.. కారణం ఖమ్మం జిల్లానే' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దళిత బిడ్డ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కులగణన చేశారు. రిజర్వేషన్ తీసుకుని వచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్దామని చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అగ్రవర్ణాలు బ్రతికినట్లుగా కింది వర్గాలు కూడా బ్రతికేలా చూసేది కాంగ్రెస్ పార్టీ. సమాజంలో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా పేద వారికి ఫలాలు అందాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీది. గత ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష. వచ్చే సంవత్సరం నాటికి కమ్యూనిటీ- హాల్ పూర్తి చేసుకునే బాధ్యత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలదే. కులాలను, మతాలను ఇష్టపడితే తప్పులేదు.. ఇతర కులాలను, మతాలను కించపరచడం తప్పు' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకి దేవాలయం వంటిది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖమ్మం జిల్లా ఎంతో తోడ్పాటు- అందించింది. నైపుణ్యం, చైతన్యం ఖమ్మం జిల్లాలో ఉంది. అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడించింది. లక్ష 78 వేల కోట్ల విదేశీ నిధుల తెచ్చాం. పదేళ్ల పాటు- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అప్పుల ఊబిలోకి నెట్టి బీఆర్ఎస్ పలాయనం బాట పట్టింది. ఈ నెలలో కార్పొరేషన్, డైరెక్టర్లను భర్తీ చేస్తాం. గుజరాత్ తరహాలో పార్టీ పదవుల ఎంపిక వుంటు-ంది. కార్యకర్తలను నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్. క్రింది స్థాయి కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది. మీ శ్రమ వల్లనే అధికారంలోకి వచ్చాం' అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## రూ.2.99 లక్షల కోట్లతోఅమృత్ 2 అమలు చేస్తున్నాం

చేసింది. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు అందించగలిగినం. 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్‌లు అందించాం. వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలిగినం. 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను మార్చుకోగలిగినం. అట్లాగే 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది. మన రాష్ట్రం విషయానికొస్తే.... అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీగారి ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినం. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు. అందులో భాగంగానే ఈరోజు చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 %ఖూ జూదీ= ఝబఎ జూూ=% లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం. నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు ఎంతో దూరదృష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకాన్ని ప్రారంభించారు. వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల ల్యాండ్ కేటాయించలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది. ఇయాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమ్రుత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతోపాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏమన్నారంటే....**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

## శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి హాజరైన నిట్టు శ్రీశైలం





**ఇబ్రహీంపట్నం వెలుతురు జూన్ 09:**
సోమవారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం తమ్మలోనిగూడెం లో బిజెపి జిల్లా నాయకులు మా ఆత్మీయ సోదరుడు శ్రీ కాలే శ్రీశైలం శ్రీమతి కాల సంధ్యారాణి (మాజీ గ్రామపంచాయతీ సభ్యురాలు) గార్ల ఆహ్వాన మేరకు శ్రీశ్రీశ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి శ్రీ శ్రీ మల్లన్న స్వామి గొల్ల కేతమ్మ దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సోమవారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం తమ్మ లోనిగూడెం లో బిజెపి జిల్లా నాయకులు మా ఆత్మీయ సోదరుడు శ్రీ కాలే శ్రీశైలం – శ్రీమతి కాలే సంధ్యారాణి (మాజీ గ్రామపంచాయతీ సభ్యురాలు) గార్ల ఆహ్వాన మేరకు శ్రీశ్రీశ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి శ్రీ శ్రీ మల్లన్న స్వామి గొల్ల కేతమ్మ దేవి కళ్యాణ మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్. నిట్టు శ్రీశైలం. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి. నల్లవెల్లి మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సిరామౌని శేఖర్ యాదవ్, తమ్మలోనిగూడెం (మాజీ ఉప సర్పంచ్) నాగేశ్వర్ రెడ్డి గార్లను కురుమ యాదవ సంఘం కుల పెద్దలు శ్రీ కర్ర బుచ్చయ్య గొరిగే ఐలయ్య ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిథులకు శాలువాతో సన్మానం చేసి మెమోటో అందజేయడం జరిగినది.



తెలంగాణ స్టేట్ క్యాబినెట్ మినిస్టర్గా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన వాకిటి శ్రీహరి సోమవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరికి, మంత్రి సురేఖ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

**హైదరాబాద్ వెలుతురు జూన్ 09:**


### చురుగ్గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

పథకానికి సంబంధించి గతవారం రోజుల్లో ఇప్పటి వరకు 1549 ఇండ్లు బేస్మెంట్, 481ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 117 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం ఆ ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్ధిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయినవి 9, 877, గోడలు పూర్తి అయినవి1839, స్లాబు పూర్తయిన 388 ఇండ్లకు మొత్తం రూ .98.64 కోట్లు నిధులు విడుదల చేశామన్నారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వ పర్యవేక్షణ మాత్రమే ఉంటుందని నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదని లబ్ధిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకుని సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్ధిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్ధిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.

## మరో దేశంలో అయితే కాళేశ్వరానికి బ్రహ్మరథం

- బద్నాం చేయడమే కాంగ్రెస్, బిజెపిల లక్ష్యం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జూన్9( వెలుతురు):**



మరో దేశంలో అయితే కాళేశ్వరానికి బ్రహ్మరథం పట్టేవారని కెటిఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్అన్నారు. కాళేశ్వరం అంశంపై ఏర్పాటు- చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కేటీ-ఆర్ కాళేశ్వరం గురించి మీడియాతో మాట్లాడారు. మరో దేశంలో ఈ ప్రాజెక్టును నిర్మించి ఉంటే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని, మన దేశంలో కాంగ్రెస్, భాజపా రాజకీయాలకు పావుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అనేది వ్యక్తిగత నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. ఆధారంలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగంపై ఉంటు-ంది. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదు. కాళేశ్వరం అంశంలో దాచాల్సిందేమీ లేదు. అసత్య ఆరోపణలు చేస్తూ నోటీ-సులతో వేధిస్తున్నారు. కమిషన్ ముందు హరీశ్రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ కొత్తగా చెప్పేదేమీ ఉండదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరూ భారాసలో లేరు. మీడియా మేనేజ్మెంట్తో ప్రధాని మోదీ దృష్టిలో పడేందుకు రేవంత్రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదు

మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్నాడు

అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యింది

పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారు

విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ ను బహిరంగ పర్చాలి

ప్రభాకర్ రావువల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయి.

ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి పైనే కాదు...నాతోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతల, జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు

భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు...ఆయనవల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు

ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి.

ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు?

కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై సీరియస్ గా చర్యలు తీసుకోవాలి.

ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది.

18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదు?

ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలి. ప్రభాకర్ రావుసహా ఆయనవెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందే

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ వెలుతురు జూన్ 09:**



## అర్చకుల చిరకాల కోరికను నేరవేర్చిన దేవాదాయ శాఖ మంత్రి సురేఖ

- అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంపు
- అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి ఏర్పాటు... వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వ కీలక నిర్ణయం
- అర్చక సంక్షేమ నిధి పోస్టరును రిలీజ్ చేసిన మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ఉన్నతాధికారులు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 09:**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకుల చిరకాల కోరికను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీర్చారు. అన్ని ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తున్న అర్చక, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేశారు. సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు తదితర అధికారులతో అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి పోస్టరును రిలీజ్ చేశారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... అర్చక, ఉద్యోగుల కోసం తమ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయి వరకు గల దేవాలయాలలో పని చేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు లబ్ది చేకూరుతుందని ఆమె వ్యాఖ్యానించారు. అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యుటీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ధూపదీప నైవేద్య అర్చకులకు మరణానంతరము చెల్లించు గ్రాట్యుటీ నిర్ధారించినట్టు చెప్పారు. మరణానంతరము చెల్లించు ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తము చెల్లింపు ఈ నిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ నిధి కింద ఉద్యోగులకు... మెడికల్ రీయింబర్స్మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు మరియు మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యా పథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అందజేయడం జరుగుతుందన్నారు. పైన పేర్కొన్న పథకాలలో రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యుటీ పథకానికి 28.05.2025 రోజున అర్చక సంక్షేమ బోర్డు వారు గతంలో చెల్లించిన గ్రాట్యుటీ రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంచినట్టు చెప్పారు. ఇట్టి గ్రాట్యుటీ మొత్తమును సదరు ఉద్యోగి యొక్క బ్యాంకు ఖాతాలో ఏక మొత్తములో వారి సర్వీసు కాలమునకు లోబడి చెల్లిస్తామన్నారు. ఎవరైనా అకాల చనిపోతే, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ20,000/- ల నుండి రూ 30,000/- లకు పెంచినట్టు చెప్పారు. కాగా, ఈ అంశానికి సంబంధించి ప్రాంతీయ, జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు అర్చక, ఉద్యోగ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేస్తారని మంత్రి వివరించారు. ఈ నిర్ణయంతో అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున లబ్ది జరుగుతుందని మంత్రి కొండా సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు.

### 11 ఏళ్ల పాలనలో లోపించిన జవాబుదారీతనం: రాహుల్

**న్యూఢిల్లీ,జూన్9( వెలుతురు):**
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో జవాబుదారీతనం లోపించిందని, కేవలం ప్రచారార్భాటమే కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. వర్తమానం గురించి కేంద్రం మాట్లాడటం మానేసి 2047 గురించి కలలు కంటోందని విమర్శించారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ప్రయాణికులతో కిక్కిరిసిన లోకల్ ట్రైన్ నుంచి కిందపడి నలుగురు ప్రయాణికులు ఆదివారం మృతిచెందడం, ఆరుగురు గాయపడిన ఘటన అనంతరం రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్లో సంతాపం ప్రకటించారు.



## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్దే

- గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది
- సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి



**సూర్యాపేట,జూన్9( వెలుతురు):**
గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసిని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసి బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసి ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసి డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మీ పథకంలో ఆర్టీసీ గట్టెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసిని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఒలెక్ట్రా పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మీ పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మీ పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క, మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొండరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టీసికి డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. ఆర్టీసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టీసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టీసి బస్సులు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నందునే ఆర్టీసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టీసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టీసి లాభాల బాటలో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టీసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒలెక్ట్రా లోపల 2,800 బ్యాటరీ బస్సులను తీసుకు వస్తాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

### నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్లను హరీశ్రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశారని హరీశ్రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల ఎకరాల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే.. రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కోస్ సంస్థ నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషన్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీశ్రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిగిన చర్చల మినిట్స్ను కూడా కమిషన్కు అందించానని హరీష్రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించారు.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్రావు వివరించారు. ౦

కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాటి అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆర్ స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్కు చెప్పి ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వచ్చే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమేలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏదేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంలో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్కు ఇచ్చాం అని హరీశ్రావు అన్నారు.

## సంపాదకీయం..

# స్కూళ్లు తెరిచే వేళ... నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి. లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగలి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో  సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి.పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి.  దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా  భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి  కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు.  అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు  రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

# సిబిఎన్ ది విజన్ అయితే... కెసిఆర్ ది తప్పేనా?"

**" బనకచర్ల జ్ఞానం అయితే... కాళేశ్వరం మోసం ఎలా?"**

**" అక్కడ అభివృద్ధి పాటలు... ఇక్కడ అవినీతి నినాదాలేనా?"**

**పొరుగింటి పుల్లకూర.....**

**కాలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవనాధారం**

**అప్పుడు అన్న ఇప్పుడు అవి నీతి ఉంటుంది.**

**ప్రాజెక్టు వల్ల ఎన్ని ఎకరాలు సాగునీ రు అందుతుంది.**

**పోలవరాన్ని పదేళ్ల పథకం అంటారు... కాళేశ్వరాన్ని కల అని అంటారా?"**

**" నీటి ప్రాజెక్టులకి నీరూపమే కాదు... రాజకీయ ముద్రలు కూడా?"**

**ఆర్థికంగా పోలవరం చక్కటి ప్రాజెక్ట్ అయితే... కాళేశ్వరం దోపిడీగా ఎలా?"**

**ఒకరికి శ్రేయస్సు, మరొకరికి అపకీర్తి? ఇదేనా న్యాయం!"**

## కాలేశ్వరం ప్రాజెక్టు వివరాలు

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన మరియు అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టులలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ఒకటి. ఇది తెలంగాణను “కోటి ఎకరాల మాగాణం”గా మార్చాలనే లక్ష్యంతో ప్రారంభించబడింది.

ప్రాజెక్టు నేపథ్యం మరియు లక్ష్యాలు

ఈ ప్రాజెక్టు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత – చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు యొక్క పునఃరూపకల్పన.

**ప్రధాన లక్ష్యం:**

గోదావరి నది నుండి నీటిని ఎత్తిపోసి, తెలంగాణలోని దాదాపు 20 జిల్లాలకు సాగు, తాగు, మరియు పారిశ్రామిక అవసరాలకు నీటిని అందించడం.

**నీటి ఎత్తిపోత లక్ష్యం:**

సుమారు 235 టీఎంసీల నీటిని (రోజుకు 2 టీఎంసీల చొప్పున 90 రోజులు, 180 టీఎంసీలు గోదావరి నది నుండి) ఎత్తిపోయడం.

లి ఆయకట్టు లక్ష్యం: మొత్తం 45 లక్షల ఎకరాల ఆయకట్టుకు (19.63 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 18.82 లక్షల ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు) నీరందించడం.

ప్రాజెక్టు నిర్మాణం మరియు ప్రత్యేకతలు

**నిర్మాణ ప్రదేశం:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహదేవ్%బ200ఽ%పూర్ మండలం, కన్నేపల్లి గ్రామం వద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేజ్ ఎత్తిపోతల పథకం ఇది.

**ముఖ్య భాగాలు:**

ఈ ప్రాజెక్టులో మొత్తం 20 దశల్లో లిఫ్టులు, 19 పంప్ హౌస్u200cలు, మరియు 20 రిజర్వాయర్లు ఉన్నాయి.

“బాహుబలి మోటార్లు”:

ఒక్కొక్కటి 139 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన భారీ మోటార్లు దీని ప్రత్యేకత. వీటి ఆపరేషన్ కోసం 12 సబ్ స్టేషన్లు నిర్మించారు.

**సొరంగాలు:**

భూమి అడుగున పది మీటర్ల వ్యాసంతో 203 కిలోమీటర్ల మేర సొరంగాలు నిర్మించారు. నీటి తరలింపునకు ఇంత పొడవైన సొరంగం ప్రపంచంలోనే మరెక్కడా లేదు.

**జల నిల్వ:**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ద్వారా గోదావరిలో దాదాపు 130 నుండి 150 కిలోమీటర్ల మేర నిత్యం నీరు అందుబాటులో ఉంటుంది.

ప్రాజెక్టు వ్యయం మరియు స్థితి

**అంచనా వ్యయం:**

ప్రాజెక్టును మొదట దాదాపు రూ. 80,500 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టగా, ఇది తర్వాత రూ. 1,02,267.99 కోట్లకు పెరిగింది.

**ప్రారంభం:** ప్రాజెక్టు భూమి పూజ 2016 మే 2న జరిగింది.

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక అద్భుతమైన ఇంజినీరింగ్ అద్భుతంగా అభివర్ణిస్తుండగా, విపక్షాలు దీనిపై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నాయి. అయితే, ఈ చర్చలో ఒక ముఖ్యమైన కోణాన్ని BRS ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లలేకపోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అదే, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 80 వేల కోట్లతో నిర్మించిన బనకచర్ల కాలువతో కాళేశ్వరాన్ని పోల్చడం.

**బనకచర్ల కాలువ – ఒక ‘గేమ్ ఛేంజర్’?**

చంద్రబాబు నాయుడు పాలనలో, రాయలసీమకు నీటిని అందించాలనే లక్ష్యంతో సుమారు 80 వేల కోట్ల రూపాయల వ్యయంతో బనకచర్ల కాలువ ప్రాజెక్టును చేపట్టారు. ఆ సమయంలో ఈ ప్రాజెక్టు వ్యయంపై, దాని అవసరంపై అనేక విమర్శలు వచ్చాయి. అయినా, చంద్రబాబు నాయుడు దీనిని ఒక దూరదృష్టితో కూడిన ప్రాజెక్టుగా, రాయలసీమకు జీవనాడిగా అభివర్ణించారు. కాలక్రమేణా, ఈ ప్రాజెక్టు రాయలసీమకు నీటిని అందించడంలో కీలక పాత్ర పోషించిందని, దానిని చంద్రబాబు నాయుడు ‘గేమ్ ఛేంజర్’ నిర్ణయంగా ఆయన మద్దతుదారులు పేర్కొంటారు.

కాళేశ్వరం తప్పు ఎలా అవుతుంది?

ఇప్పుడు అదే తర్కాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్వయిస్తే, బిఆర్ఎస్ పక్షం నుంచి సరైన వాదన వినిపించడం లేదనే అభిప్రాయం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కూడా భారీ వ్యయం (సుమారు 80 వేల కోట్ల రూపాయలు) అయింది. తెలంగాణలోని అనేక జిల్లాలకు నీటిని అందించడం, వ్యవసాయాన్ని సుసంపన్నం చేయడం, తాగునీటి సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యాలతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. బిఆర్ఎస్ ప్రకారం, ఇది తెలంగాణకు ఒక వర ప్రదాయిని. అయితే, బనకచర్ల కాలువను ‘ముందుచూపు’తో కట్టిన ప్రాజెక్టుగా, చంద్రబాబు నాయుడును ‘గేమ్ ఛేంజర్’గా కీర్తిస్తున్నప్పుడు, తెలంగాణ ప్రజల దాహార్తిని, వ్యవసాయ అవసరాలను తీర్చడానికి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం ఎందుకు ‘తప్పు’ అవుతుందనే ప్రశ్నను బిఆర్ఎస్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో విఫలమైంది.

**ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బిఆర్ఎస్ వైఫల్యం:**

చంద్రబాబు నాయుడు బనకచర్ల ప్రాజెక్టును ఎలా అయితే ప్రజలకు ఒక గొప్ప ప్రయోజనకరమైన పథకంగా చూపించగలిగారో, అదే స్థాయిలో కెసిఆర్ మరియు బిఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించలేకపోయారనేది స్పష్టం. ప్రాజెక్టు వ్యయం, డిజైన్, నిర్వహణపై విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడంలో, వాటిని వాస్తవాలతో తిప్పికొట్టడంలో బిఆర్ఎస్ వెనుకబడిపోయింది.

చంద్రబాబు నాయుడు బనకచర్లను ఒక విజయం సాధించిన ప్రాజెక్టుగా నిరూపించుకోగలిగారు. మరి బిఆర్ఎస్ కాళేశ్వరాన్ని తెలంగాణకు ఒక ‘గేమ్ ఛేంజర్’ ప్రాజెక్టుగా ఎందుకు నిరూపించుకోలేకపోతోంది? ఈ ప్రశ్నకు సమాధానం దొరికితేనే, కాళేశ్వరంపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగిపోతాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలంటే, బిఆర్ఎస్ పార్టీ మరింత పారదర్శకంగా వ్యవహరించాలి. బనకచర్ల వంటి ప్రాజెక్టులను ఉదాహరణగా చూపిస్తూ, భారీ ప్రాజెక్టుల అవసరాన్ని, వాటి దీర్ఘకాలిక ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలి. కేవలం రాజకీయ ఆరోపణలకు పరిమితం కాకుండా, వాస్తవాలను, గణాంకాలను ప్రజల ముందుంచాలి. అప్పుడే కాళేశ్వరం ప్రాజెక్టు విలువను ప్రజలు గుర్తిస్తారు, మరియు బిఆర్ఎస్ పార్టీ తన వాదనను బలంగా వినిపించగలుగుతుంది.

**ప్రాజెక్టు పరిధి:**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం అనేది గోదావరి నదిపై నిర్మించిన ఒక బహుళార్ధ సాధక ఎత్తిపోతల ప్రాజెక్టు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టులలో ఒకటిగా పరిగణించబడుతుంది. తెలంగాణలోని 13 జిల్లాల్లో సుమారు 18.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం.

హైదరాబాద్‌తో సహా పలు పట్టణాలకు తాగునీరు అందించడం.  పారిశ్రామిక అవసరాలకు నీటిని సరఫరా చేయడం. భూగర్భ జల మట్టాలను పెంచడం.

నిర్మాణ వ్యయం: ప్రాథమికంగా రూ. 80,000 కోట్ల అంచనాతో ప్రారంభమైనా, వ్యయం రూ. లక్ష కోట్లకు పైగా పెరిగిందని నివేదించబడింది. ఈ వ్యయ పెరుగుదల ప్రధాన విమర్శలలో ఒకటి.

**ప్రధాన విమర్శలు:**

**అధిక వ్యయం:**

ప్రాజెక్టు నిర్మాణానికి అయిన భారీ వ్యయంపై విపక్షాలు తీవ్ర ఆరోపణలు చేశాయి, ఇది అవినీతికి దారితీసిందని ఆరోపించాయి.

**డిజైన్ లోపాలు:**

ముఖ్యంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కుంగిపోవడం లేదా దెబ్బతినడం వంటి సంఘటనలు ప్రాజెక్టు డిజైన్ మరియు నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తాయి.

**పర్యావరణ ప్రభావం:**

ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి జరిగిన నష్టంపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అటవీ భూముల మళ్లింపు, జీవవైవిధ్యంపై ప్రభావం వంటి అంశాలు చర్చనీయాంశమయ్యాయి.

**ప్రయోజనాల అతిశయోక్తి:**

ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అతిశయోక్తి చేసిందని, వాస్తవంగా అంత సాగునీరు అందడం లేదని విమర్శకులు వాదించారు.

**మొబిలిటీ సమస్యలు:**

ప్రాజెక్టులో ఎత్తిపోతల వ్యవస్థలు, పంపు హౌస్‌లు నిర్వహణకు భారీ విద్యుత్ అవసరం. విద్యుత్ ఖర్చు, నిర్వహణ భారంపై కూడా విమర్శలున్నాయి.

బనకచర్ల కాలువ తెలంగాణ ప్రాజెక్టులో భాగంగా బనకచర్ల కాలువ నిర్మించబడింది. ఇది కృష్ణా నది నీటిని శ్రీశైలం నుండి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల మీదుగా చెన్నై వరకు తరలించే లక్ష్యంతో నిర్మించబడింది.

**లక్ష్యం:**

రాయలసీమ ప్రాంతంలోని కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు, చెన్నై నగరానికి తాగునీరు అందించడం.

**నిర్మాణ వ్యయం:**

ఈ ప్రాజెక్టు కూడా భారీ వ్యయంతో నిర్మించబడింది, దీనిపై అప్పట్లో చాలా చర్చ జరిగింది. మీరు ప్రస్తావించిన 80 వేల కోట్లు అనేది అప్పట్లో ఒక పెద్ద అంచనా, దానిపై కూడా విమర్శలు ఉండేవి. నిర్మాణ జాప్యం, వ్యయ పెరుగుదల, నీటి లభ్యతపై సందేహాలు మొదలైన విమర్శలు ఈ ప్రాజెక్టుపైనా ఉండేవి.

**పోలిక మరియు రాజకీయ కోణం:**

**సారూప్యతలు:**

రెండు ప్రాజెక్టులు కూడా భారీ ఎత్తిపోతల పథకాలు.

రెండు ప్రాజెక్టులు కూడా భారీ వ్యయంతో నిర్మించబడ్డాయి.

రెండు ప్రాజెక్టులపై కూడా వాటి నిర్మాణ సమయంలో తీవ్రమైన విమర్శలు, వ్యయ అంచనాలపై సందేహాలు వ్యక్తమయ్యాయి.

రెండు ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం కరువు పీడిత ప్రాంతాలకు నీటిని అందించడం.

**భిన్నత్వం మరియు రాజకీయ వాదన:**

చంద్రబాబు నాయుడు తెలుగుగంగ ప్రాజెక్టు, ముఖ్యంగా బనకచర్ల కాలువను రాయలసీమకు జీవనాడిగా, తన దూరదృష్టికి నిదర్శనంగా ప్రచారం చేయగలిగారు. కాలక్రమేణా, ఆ ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రజలకు చేరడం వలన దానిపై ఉన్న విమర్శలు సన్నగిల్లాయి.

బిఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును అదే స్థాయిలో తెలంగాణకు ఒక ‘గేమ్ ఛేంజర్’గా ప్రచారం చేయడంలో విఫలమైంది. ముఖ్యంగా ప్రాజెక్టు డిజైన్ లోపాలు, కుంగిపోయిన బ్యారేజీలు వంటి అంశాలు ప్రజల్లో ప్రాజెక్టుపై విశ్వాసాన్ని సన్నగిల్ల చేశాయి.   బిఆర్ఎస్ ఇప్పుడు “బనకచర్ల ముందుచూపు అయితే, కాళేశ్వరం ఎందుకు కాదు?” అనే వాదనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూస్తోంది. గత ప్రాజెక్టుల భారీ వ్యయం, అవి పడిన ఇబ్బందులను ఉదాహరణగా చూపిస్తూ, కాళేశ్వరం విషయంలోనూ అలాంటి సవాళ్లు సహజమని, కానీ దాని ప్రయోజనాలు దీర్ఘకాలికమని వాదించాలని ప్రయత్నిస్తోంది.

**బిఆర్ఎస్ చేయాల్సిన పనులు:**

వాస్తవాలను పారదర్శకంగా వివరించడం:

ప్రాజెక్టు వ్యయం, దాని ప్రయోజనాలు, నిర్వహణ ఖర్చులను ప్రజలకు స్పష్టంగా, అర్థమయ్యేలా వివరించాలి.

**సాంకేతిక లోపాలపై స్పష్టత:**

బ్యారేజీలు కుంగిపోవడం వంటి సాంకేతిక సమస్యలకు గల కారణాలు, వాటిని సరిదిద్దడానికి తీసుకున్న చర్యలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి.

**ప్రయోజనాలను హైలైట్ చేయడం:**

కాళేశ్వరం ద్వారా ఎంత మంది రైతులకు నీరు అందింది, ఎంత పంట పండింది, తాగునీటి సమస్య ఎలా పరిష్కృతమైంది వంటి వాస్తవ గణాంకాలను ప్రజలకు చూపించాలి.

**గత ప్రాజెక్టులతో పోలిక:**

బనకచర్ల వంటి గత ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు, వాటి వ్యయం, వాటి ప్రయోజనాలను ఉదాహరణగా చూపిస్తూ, కాళేశ్వరం విషయంలోనూ అలాంటి పరిస్థితులే ఉన్నాయని, కానీ దాని ప్రయోజనాలు గొప్పవని వాదించాలి.

**గత ప్రాజెక్టులు vs కాళేశ్వరం:**

**వ్యత్యాసాలు ఎందుకు?**

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులు వాటి కాలంలో భారీ వ్యయంతో కూడుకున్నవి. వాటిని నిర్మించినప్పుడు కూడా వ్యతిరేకతలు, అనుమానాలు లేకపోలేదు. అయితే, వాటిని చరిత్రలో నిలిచిపోయే విజయాలుగా చూడటానికి కొన్ని బలమైన

**కారణాలు ఉన్నాయి:**

ప్రాజెక్టుల ఆవశ్యకత, స్థానం:

అప్పటి ప్రాజెక్టులు సహజ సిద్ధమైన ప్రవాహాలపై, గురుత్వాకర్షణ ఆధారంగా నీటిని పంపిణీ చేసేలా డిజైన్ చేయబడ్డాయి. అవి నిర్మించబడిన ప్రాంతాలు, వాటి ద్వారా లబ్ధి పొందే ప్రాంతాలకు మధ్య సహజంగానే నీటి ప్రవాహం సాధ్యమైంది.

**సాంకేతిక పరిజ్ఞానం, వ్యయం:**

ఆయా ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం, వ్యయాలు, అవసరాలు వేరు. వాటిని నిర్మించిన వందల ఏళ్ల వరకు ప్రజలకు ఉపయోగపడేలా, నిర్వహణ వ్యయం తక్కువగా ఉండేలా రూపకల్పన చేశారు.

**నిర్వహణ వ్యయం:**

నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులకు నీటిని లిఫ్ట్ చేయాల్సిన అవసరం లేదు కాబట్టి, వాటి నిర్వహణ వ్యయం చాలా తక్కువ. ఇది దీర్ఘకాలంలో ప్రజలపై భారం తగ్గించింది.

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విమర్శలు రావడానికి కొన్ని ప్రధాన కారణాలు:

**లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు:**

కాళేశ్వరం ఒక భారీ ఎత్తిపోతల పథకం. గోదావరి నది దిగువన ఉన్నప్పటికీ, తెలంగాణలోని ఎత్తైన ప్రాంతాలకు నీటిని అందించడానికి భారీగా నీటిని పంపింగ్ చేయాల్సి ఉంటుంది. దీనికి నిరంతరం భారీగా విద్యుత్ వ్యయం అవుతుంది.

**నిర్వహణ ఖర్చులు:**

విద్యుత్ వినియోగం వల్ల ప్రాజెక్టు నిర్వహణ ఖర్చులు అనూహ్యంగా పెరుగుతాయి. ఇది దీర్ఘకాలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వనరులపై పెద్ద భారాన్ని మోపుతుంది.

లి ఆర్థిక వ్యయంపై ప్రశ్నలు: ప్రాజెక్టు అంచనా వ్యయం గణనీయంగా పెరిగిందని, నిధుల వినియోగంలో పారదర్శకత లేదని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

**డిజైన్, ఇంజినీరింగ్ లోపాలు:**

ఇటీవల మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం, పంప్ హౌస్‌లు మునిగిపోవడం వంటి సంఘటనలు ప్రాజెక్టు డిజైన్, నిర్మాణ నాణ్యతపై తీవ్రమైన సందేహాలను లేవనెత్తాయి. గతంలో నిర్మించిన ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి పెద్ద ఎత్తున సాంకేతిక లోపాలు వెలుగు చూడలేదు.

**ప్రత్యామ్నాయాలు, ప్రయోజనాలు:**

కాళేశ్వరం అవశ్యకత, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రత్యామ్నాయాల గురించి ప్రజలలో పూర్తిస్థాయిలో చర్చ జరగలేదన్న అభిప్రాయం ఉంది. కేవలం రాజకీయంగానే కాకుండా, ఇంజినీరింగ్, ఆర్థిక, సామాజిక కోణాల్లోనూ దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**బీఆర్ఎస్ కమ్యూనికేషన్ లోపం?**

మీరు చెప్పినట్లుగా, కాళేశ్వరం ప్రాజెక్టు ఆవశ్యకత, దాని దీర్ఘకాలిక ప్రయోజనాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లడంలో గత అధికార పార్టీ (బీఆర్ఎస్) కొంతమేర విఫలమైందనే విశ్లేషణలున్నాయి. ప్రాజెక్టుపై వచ్చిన విమర్శలు, ఆరోపణలు, సాంకేతిక సమస్యలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. అయితే, గత ప్రభుత్వ వాదనలు, ప్రాజెక్టు వెనుక ఉన్న ‘దూరదృష్టి’, తెలంగాణ భౌగోళిక అవసరాలు వంటి అంశాలపై విస్తృతమైన, బలమైన చర్చ జరగలేదు. గతంలో పెద్ద ప్రాజెక్టులను నిర్మించినప్పుడు, ఆయా ప్రభుత్వాలు వాటి ఆవశ్యకతను, ప్రయోజనాలను ప్రజలకు వివరించడంలో విజయం సాధించాయి. వాటిని రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన సోపానాలుగా ప్రజలు విశ్వసించారు. కాళేశ్వరం విషయంలో, ప్రాజెక్టు భారీ వ్యయం, సాంకేతిక సమస్యలు వంటి అంశాలు ముందు వరుసలోకి వచ్చి, దాని ప్రయోజనాలు, ఉద్దేశ్యంపై ఉన్న సానుకూల చర్చను కప్పివేశాయి. మొత్తం మీద, ఒక ప్రాజెక్టును తప్పు పట్టాలా వద్దా అనేది దాని దీర్ఘకాలిక ప్రభావం, నిర్వహణ సామర్థ్యం, ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక పరిపూర్ణత వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. గత ప్రాజెక్టులను సమర్థవంతమైనవిగా భావించడానికి అవి నిలకడగా పని చేసి, ప్రజలపై నిర్వహణ భారం తక్కువగా ఉండటం ఒక ముఖ్య కారణం. కాళేశ్వరం విషయంలో, ఈ అంశాలపైనే ఎక్కువ ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



అంబటి తిరుపతి గౌడ్

# ఉపకార వేతన బకాయిలు రాక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

***బిఆర్ఎస్ పార్టీ మాదిరిగానే విద్యార్థులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం - బీసీ నేత లింగంగౌడ్ ఆగ్రహం***



**హైదరాబాద్ వెలుతురు జూన్ 09:** గత నాలుగు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వము మంజూరు చేయవలసినటువంటి ఉపకార వేతనాలను సకాలంలో మంజూరు చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులను పట్టించుకోవడం లేదన్నారు బోధనా ఫీజులకు టోకెన్లు మంజూరు చేసిన దానికి మోక్షం కలగడం లేదన్నారు పూర్తి ఫీజులు చెల్లిస్తేనే కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇస్తామని చెబుతున్నాయి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేకపోతున్నారన్నారు బీసీ విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే ఆలోచనలు భాగంగానే ఈ యొక్క ప్రభుత్వాలు ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వడం లేదనీ లింగంగౌడ్ ఆరోపించారు.

# పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



**మునుగోడు,జూన్ 9 (వెలుతురు):** మాజీ రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతిని సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాధురి తో కలిసి రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి వెంకట్ రెడ్డి,మారగొని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి,ఈద శరత్ బాబు,ఎడవల్లి సురేష్ కుమార్,ఐతగోని విజయ్,వనం లింగయ్య, దుబ్బ రాజశేఖర్, కొమ్మినేని పద్మారావు,సురిగి లింగస్వామి,రవి, జిట్టగోని మల్లేష్,బోయపర్తి సురేష్, బోయపర్తి సైదులు, పందుల రాజేష్,పందుల సురేష్,ఈదులకంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి.

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 09** ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాలు అరికట్టాలని విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ అన్నారు, సోమవారం రోజు రామన్నపేట మండలంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు వీడియో ఫిజియన్ తీసుకుంటూ అనేక తల్లిదండ్రులను మోసం చేస్తూ వేల రూపాయలు అడ్మిషన్ల కోసం ఫీజు తీసుకోవడం జరుగుతుంది. ఇలాంటి అన్నట్టు లేకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో బుక్స్ లో యూనిఫామ్స్ టైమింగ్ లో అమ్ముతున్నారు. విద్యను వ్యాపారంగా చేసుకుని వేలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. విద్యార్థులు చట్టాన్ని ప్రకటబందిగా అమలు చేయాలని తీసుకోవాలని విద్యార్థులకు అమ్మకుండా అరికట్టాలని విద్యా వ్యాపారం అరికట్టాలని విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలకు కఠినమైన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు. నేను యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షురాలు గాయత్రి. మండల కమిటీ సభ్యులు గట్టు నరేష్, బత్తిని సందీప్, శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.

- బీసీ నేత జాజుల లింగంగౌడ్



**కొండ్రపోల్ వెలుతురు జూన్ 09:** తెట్టెకుంట కొండ్రపోల్ గ్రామాల పొలిమేర మధ్యలో ఉన్న గంగమ్మ తల్లి దేవాలయం పండగ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోసంతోషాలతో ఆనందంగా ఉండాలని,పాడి పంటలతో ప్రతి ఇల్లు కలకలలాడాలని ఆయన ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్ దాసరాజు నాగేశ్వరావు కొమ్ము కిరణ్ ఉన్నారు.

# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ నీ కలిసిన బిజెపి చౌటుప్పల్ నాయకులు



**చౌటుప్పల్, జూన్ 09 వెలుతురు:** బిజెపి చౌటుప్పల్ నాయకులు, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రెండవసారి ఎంపీగా ఎన్నికై సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రోజున కరీంనగర్ క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బత్తుల జంగయ్య గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, గట్టు మొగలయ్య ముదిరాజ్ పాల్గొనడం జరిగింది .

# ప్రధాని మోదీ , కేంద్ర మంత్రి బండి సంజయ్‌ల సక్సెస్ ఫుల్ వన్ ఇయర్ పై బిజెపి శ్రేణుల సంబరాలు...

- కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ భారీ గా బాణాసంచా పేల్చి సంబరాలు చేపట్టిన నాయకులు, కార్యకర్తలు
- ప్రధాని నరేంద్ర మోదీ 3.0 పాలనలో దేశ ఖ్యాతి పెరిగింది.
- కరీంనగర్ పార్లమెంట్ ముఖచిత్రాన్ని మార్చడానికి కేంద్రమంత్రి బండి సంజయ్ ఎనలేని కృషి...
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి..




**కరీంనగర్ వెలుతురు జూన్ 09:** ప్రధాని మోడీ , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లు పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయిందని, గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేశారని తెలిపారు. 11 ఏళ్ల ప్రధాని మోదీ పాలన విజయవంతంగా సాగిందనన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ , సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే సూత్రంతో మోడీ ప్రభుత్వం అద్భుతాలను చేసిందన్నారు. మోడీ ప్రభుత్వం నిర్ణయాలతో దేశానికి ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, వరల్డ్ లో నాలుగోవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని తెలిపారు. ప్రధాని మోదీ ఏడాదిపాలనలో ఆపరేషన్ సింధూర్ , వర్క్ సంస్కరణల తో భారతదేశ ఖ్యాతి విశ్వంలోనే మార్మోగిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మంచి పాలన , పరివర్తనే లక్ష్యంగా ముందు కొనసాగుతుందన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని , పార్లమెంటు ముఖచిత్రాన్ని మార్చడానికి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఆ దిశలో వేలకోట్ల ప్రజలతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పలు రకాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండల , గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణాల కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. వేలకోట్ల నిధులతో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. బండి సంజయ్ కుమార్ కృషితో 33 కోట్ల నిధులతో రైల్వే అభివృద్ధి, కరీంనగర్, ఉప్పల్ ఆర్ఓబి పనులు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు, న్యాయ కళాశాల కు అనుమతులు ఇప్పించారని , ఉమ్మడి జిల్లా పరిధిలో సైనిక్ స్కూల్ , ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం, కరీంనగర్ పట్టణంలోని డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం మంత్రి బండి సంజయ్ కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక పరికరాలు అందించారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు పుణ్యక్షేత్రాల డెవలప్మెంట్ కోసం , టూరిజం అభివృద్ధి కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , కళ్లెం వాసుదేవ రెడ్డి , రంగు భాస్కరాచారి , పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , పుప్పాల రఘు , దండు కొమురయ్య , నాంపల్లి శ్రీనివాస్, ఏ న్నం ప్రకాష్, కటకం లోకేష్, బండ రమణారెడ్డి, దుబాల శ్రీనివాస్, వంగల పవన్, కో లగని శ్రీనివాస్, లడ్డు ముందడ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, లతో పాటు కరీంనగర్ పట్టణ జోన్ ల అధ్యక్షులు, మండల అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**వెల్తురు న్యూస్, అమ్రాబాద్ :** అమ్రాబాద్ మండల కేంద్రం స్వామి వివేకానంద చౌరస్తా లో భారతీయ జనతా పార్టీ మండల నూతన కమిటీని అమ్రాబాద్ మండల బిజెపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా నాయకుల సహకారంతో బిజెపి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా గోలి శివ ఉపాధ్యక్షులుగా కుందేల మహేష్ యాదవ్ కార్యదర్శులుగా మాధగోని సతీష్ కుమార్ గౌడ్, జబ్బు కృష్ణ యాదవ్, రసముల సాయి, వాల్యాయి డీజే రాజు ను ఎన్నుకున్నారు. అనంతరం వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్కర్నూల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ నూతన కమిటీని ఎన్నుకున్న సభ్యులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ వల్ల అమ్రాబాద్ మండల భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. పార్టీ సిద్ధాంతాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని విజయ డంకా మోగించాలి ప్రతిక్షణం ప్రజల పక్షాన పోరాటం చేయాలనారు. బిజెపి ద్వారా ప్రణాళికలు రూపొందించి ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు వల్యా నాయక్ ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి జిల్లా నాయకులు చంద్రయ్య యాదవ్ రాజు నోముల పరమేష్ గౌడ్ నాగరాజు యాదవ్ గోలి అంజి నోముల శంకర్ గౌడ్ క్రాంతి నక్క మల్లేష్ యాదవ్ నోముల అక్షిత్ గౌడ్ మొగిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన గోటూరి రవీందర్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 09:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులుగా ప్రమాణం స్వీకారం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి గారిని బీసీ పొలిటికల్ జెఏసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్ సోమవారం ఘనంగా సన్మానించారు. బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలిపిన బీసీ పొలిటికల్ జెఏసి, రంగారెడ్డి జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల వినోద్ సాగర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిరంతర వైద్య సేవలు అందించిన డాక్టర్. వెంకటి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్ జిల్లా.




**హైదరాబాద్ వెలుతురు జూన్ 09:** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన చేప మందు ప్రసాదం కార్యక్రమంలో ఏడవ తేదీ నుండి ఈరోజు వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిరంతరము 24/7 వైద్య సేవలు అందించారు. శనివారము రోజు 6 టీములు ఏర్పాటు చేసి ఒక్కొక్క టీం లో ఒక వైద్యునితోపాటు నలుగురు సిబ్బందితో అన్ని రకాల మందులు, equipments, బెడ్స్ కూడా ఏర్పాటు చేసి చేప ప్రసాదానికి వచ్చి అస్వస్థకు గురై వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి చికిత్స, మరియు మందులు ఇవ్వడం జరిగింది. డాక్టర్ వెంకటి, DMHO ప్లానింగ్, మానిటరింగ్ , పకడ్బందీ ప్రణాళిక ప్రకారం వైద్యులు, సిబ్బంది నిరంతరం వైద్య సేవలు అందించారు . ఆదివారం రోజు 15 వైద్య బృందాలు ఏర్పాటు చేసి ఒక్కొక్క వైద్య బృందంలో వైద్యునితోపాటు నలుగురు సిబ్బంది మొత్తం 75 వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సోమవారం రోజున ఆరు వైద్య బృందాలు ఏర్పాటు చేసి ప్రతి బృందంలో ఒక వైద్యుడు సిబ్బంది మొత్తం 30 మంది పాల్గొన్నారు. వీరికి తోడు క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ హేమలత Dy DMHO, వైద్య శిబిరాలను సందర్శిస్తూ సిబ్బంది మందులు , equipments గురించి మానిటరింగ్ చేశారు. డాక్టర్ వెంకటి DMHO మూడు రోజులు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఉంటూ క్యాంపుల పర్యవేక్షణ , ప్రత్యక్షంగా రోగులకు చికిత్స చేసి ప్రజలకు మేలైన సర్వీసెస్ , చికిత్స మందులు, ఇవ్వడం జరిగింది. 24/7, మానిటరింగ్ చేయడం జరిగింది వీరికి తోడు ప్రోగ్రామ్ ఆఫీసర్స్, SPHO ‘s, పాల్గొన్నారు. 4 మూడు రోజులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో అస్వస్థకు గురైన1248 వైద్య శిబిరంలో పరీక్షలు, చికిత్స, మందులు ఇవ్వడం జరిగింది. అందరు కూడా ఆరోగ్యవంతులుగా శిబిరం నుంచి వెళ్లారు. 11 రోగులను ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది. వారు కూడా పూర్తిగా రికవరీ అయ్యారు.







## నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పకడ్బందీగా చేపట్టాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి






**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09**

నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ నూతన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.నూతన బూత్ స్థాయి అధికారులకి శిక్షణ అందించాలని ,బూత్ స్థాయి అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులు / ఒప్పంద ఉపాధ్యాయులు / అంగన్వాడి టీచర్లు / ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న ఇతర శాఖల ఉద్యోగులను ఎంపిక చేయాలని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లు మాత్రమే ఉండాలని, ఎక్కువగా ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఈనెల 25వ తేదీ నుండి గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించాలని, వారు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, 25వ తేదీ వరకు గుర్తింపు కార్డులు అందించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, బూత్ స్థాయి అధికారుల నియామకంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండలాధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09**

అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్ లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09

రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుదారులు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల నుండి ఈ నెల 30వ తేదీ వరకు పొందవచ్చని తెలిపారు. జిల్లాలో తలెత్తిన సాంకేతిక సమస్యలను ఈ పాస్ ఇంజనీర్ల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. తహసిల్దార్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తమ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తారని, జిల్లాలో ఇప్పటివరకు 43.35 శాతంతో 87 వేల 552 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ డీలర్ కానీ, కార్డుదారులు కానీ రేషన్ సన్న బియ్యం పక్కదారి మల్లించి విక్రయించినట్లయితే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ చట్టం ప్రకారం సదరు రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుదారుడు విక్రయించినట్లయితే సదరు కార్డును రద్దు పరచి క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోను సవరించాలి ఎస్టీయూ

**కరీంనగర్ వెలుతురు జూన్ 09:**

కరీంనగర్– పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే ప్రక్రియ నిలుపుదల చేయాలని ఎస్టీయూ జిల్లా శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.. జీవో 25ని




సవరించాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, మెరుగైన అభ్యసన వాతావరణం కల్పించాలని జిల్లా శాఖ డిమాండ్ చేసింది స్థానిక కరీంనగర్లోని సాధన స్కూల్లో ఎస్టీయూ 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా రవీంద్ర చారి సంఘపతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ 79 వసంతాలుగా




ఉపాధ్యాయ ఉద్యమమే హక్కుల సాధనకు పరమ మార్గమని భావించిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనలో ముందుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రథమ ప్రాధాన్యంగా సంఘం పనిచేసిందని, నికార్సయిన ఉపాధ్యాయులను నాయకులను సమాజానికి సంఘం అందజేసిందని ఉపాధ్యాయుల్లో పోరాట పటిమను పెంచి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్ కట్టా రవీంద్రాచారి జిల్లా ఆర్థిక కార్యదర్శి గుండ శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నింటి తిరుపతిరావు రాష్ట్ర బాధ్యులు కొట్టె లక్ష్మణరావు, వెలిచాల వెంకటస్వామి, యెనగంటి బాలాజీ, వివేకానంద చారి,కోట శ్యామ్ కుమార్, రసూల్, వి రవీందర్, తాటిపాముల శ్రీనివాస్, మధిర వేణుగోపాల్, చొప్పదండి రామకృష్ణ, మానుపాటి బుచ్చయ్య, లక్ష్మణాచారి, కందుకూరి శ్రీనివాస్, కరంవీర్, వివిధ మండలాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

- **మొదట విడతలో 8మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత**
- **కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డిరెడ్డి నారాయణరెడ్డి**

**వెలుతురు, హైదరాబాద్ జూన్ 09:**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరె డ్డిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సీ.ఎస్.కే ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి హాజరై చారకొండ మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీ వ్యాప్తంగా మంజూరైన 8 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలను పంపిణీ చేసి, మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో ఒక్కొక్కటిగా అమ లు చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒక్కట న్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం ఏర్పాడిన వెంటనే ప్ర తి గ్రామంలో నిరుపేద లకు ఇండ్లు ఇవ్వడం చాలా



సంతోషంగా ఉంద న్నారు.మొదటి విడతలో నియో జవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కగా ఇప్పటికు చాలా గ్రామాల్లో ఇండ్ల నిర్మాణం జరుగుతుందన్నా రు. మొదటి విడతలో పేరు రాని వారు అధైర్యపడవద్ద న్నారు. వారి కి రెండవ విడతలో ఇండ్లు వస్తా యని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకు లు, మాజీ ఎంపీటీసీ నృపాల్, గ్రామ అధ్యక్షుడు సి రాజ్, మాజీ వార్డ్ సభ్యులు జైపాల్ నాయ క్, పవన్ నాయక్, తిరుపతయ్య, గ్రామపం చాయతీ నాయకు లు, లబ్ధిదారు లు తదితరులు పా ల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన మద్దూరి అఖిల తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్, ఇంక్లైన్ బస్తి లకు చెందిన కాలనీవాసులు ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ ప్రజలు తమ భూములు కె కె ఓపెన్ కాస్ట్ లో పోయాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన నాగుల కార్తీక్ మా తాత పేరిట గల భూమిని వారసుడైన మా నాన్న పేరిట కాకుండా ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బాపు



తాను దివ్యాంగుడిని అని, తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నమునూరు గ్రామానికి చెందిన సల్లూరి దుర్గయ్య తాను కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపుల పూర్ గ్రామానికి చెందిన నర్నేని అస్మిత తన తండ్రి పేరిట నస్పూర్ మండలం సీతారాంపల్లి శివారులో ఉన్న భూమి ఆయన మరణించినందున తనకు వారసత్వంగా వచ్చిందని, ఇట్టి భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 31 వేల 702 మంది రైతుల ఖాతాలలో 360 కోట్ల రూపాయల జమ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 31 వేల 702 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 99 వేల 383 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 360 కోట్ల 10 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి



కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్ లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించి ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో 1 లక్షా 99 వేల 383 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78 శాతం అంటే 54 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతుల నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరిగిందని తెలిపారు.

వెలుతురు

## సీనియర్ వైద్యులు డాక్టర్ భూమ్ రెడ్డి గారి మరణ వార్త కలచివేసింది

*కరీంనగర్ వాస్తవ్యులు వైద్య వృత్తిలో ఎంతో నైపుణ్యం ఉన్న సీనియర్ డాక్టర్ భూమ్ రెడ్డి గారి ఆకస్మిక మృతి పట్ల నా ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తున్నాను.*

**కరీంనగర్ వెలుతురు జూన్ 09:**



వారి ఆకస్మిక మరణ వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది, స్వర్గస్తులైన భూమ్ రెడ్డి గారికి ఘన నివాళి అర్పిస్తూ సంతాపాన్ని తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వైద్య వృత్తిలో ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతి గాంచిన భూమ్ రెడ్డి గారు దూరం అవడం పట్ల వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు అండగా నిలవాలని వారికి కొండంత ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటూ



**–పొన్నం ప్రభాకర్**
**రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు**

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు యాదవ్







**మునుగోడు వెలుతురు జూన్ 09:**

కొంపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 23 మంది లబ్ధిదారులకు ఇటీవల స్వయంగా గ్రామానికి విచ్చేసి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు మునుగోడు శాసనసభ్యులు గౌరవనీయులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సోమవారం రోజున మన కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సూచిస్తూ నిర్మాణానికి సిద్ధంగా ఉన్న వివిధ ఇందిరమ్మ ఇండ్లను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెదిరే విజేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామి, హౌసింగ్ ఏఈ అనిల్, బోయపర్తి ప్రసాద్, సుర మహేష్ గ్రామస్తులు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ డివిజన్ లోని పైప్ లైన్ బస్తీ, ఫరియర్ బస్తీలో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పర్యటన



**హైదరాబాద్ వెలుతురు జూన్ 09:**

సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లోని పైప్ లైన్ మరియు ఫరీద్ బస్తీలో గత కొన్ని రోజులుగా నీటి సమస్య నీటి సమస్య ఉంది అని తెలుసుకొని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అక్కడికి వెళ్లి సానికూడా కలిసి తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, హితేష్, సందీప్, నదీమ్, మోసిన్, జహీద్, తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ ఉపాధ్యక్షులు డాక్టర్ భూంరెడ్డి గారి మరణం బాధాకరం

- **తెలుగు రాష్ట్రాల్లో వైద్య రంగంలో భూంరెడ్డి గారి పేరు తెలియని వాళ్లుండరు**
- **కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి సంతాప సందేశం**

**కరీంనగర్ వెలుతురు జూన్ 09:**

ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ ఉపాధ్యక్షులు డాక్టర్ భూంరెడ్డి గారి మరణం బాధాకరం. తెలుగు రాష్ట్రాల్లో వైద్య రంగంలో భూంరెడ్డి గారి పేరు తెలియని వాళ్లుండరు. కరీంనగర్ లో మొట్ట మొదటి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించడమే కాకుండా జిల్లాలోనే ప్రైవేట్ రంగంలో తొలి ఆపరేషన్ నిర్వహించిన గొప్ప డాక్టర్ భూంరెడ్డి . స్వతహాగా సర్జన్ అయిన డాక్టర్ భూంరెడ్డి తన దగ్గరకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలందిస్తూ పేదల పాలిట దేవుడిగా మారిన మహానుభావుడు డాక్టర్ భూంరెడ్డిగారు. చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భూంరెడ్డిగారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో యూరాలజీ, న్యూరో సర్జరీ కేసులకు పెట్టింది పేరు. భూంరెడ్డిగారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా.

# విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09**

రాష్ట్రంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయితీ రాజ్ కార్యదర్శి లోకేష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణి, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బడి వయసు ఉన్న ప్రతి ఒక్కరు పాఠశాలలలో ఉండే విధంగా కృషి చేయడం జరుగుతుందని, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరుగుతుందని, అంగన్వాడీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు చేరే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు శిక్షణ అందించడం జరిగిందని, పాఠశాలలలో పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించడంతో పాటు బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాలలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద వంటశాలల నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలను సందర్శించి పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలపై పర్యవేక్షించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్లు, వివిధ సంఘాల నాయకుల సమన్వయంతో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 వేలమంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 30.24 లక్షల పాఠశాల విద్యార్థులకు యూనీఫార్మ్ తయారు చేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ఇప్పటి వరకు 12 లక్షల 83 వేల దుస్తులు తయారు చేయడం జరిగిందని, పాఠశాలల ప్రారంభానికి ఒక జత దుస్తులు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని తెలిపారు. 110 కోట్ల రూపాయల వ్యయంతో 22 ఇందిరా మహిళా భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలతో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు 6 నుండి 10 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించాలని, రహదారులకు సమీపంలో ఉండేలా చూడాలని, మాసాంతం లోపు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి వివాదాలు లేని భూములలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్టోబర్ 2వ తేదీలోగా ప్రారంభించేలాగా చర్యలు తీసుకోవాలని, వచ్చే 10 రోజులలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి దివ్యాంగులకు యు. డి. ఐ. డి. ద్వారా ధ్రువపత్రం అందజేయడం జరుగుతుందని, 21 దివ్యాంగ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ సంఘాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, సమావేశాలు నిర్వహించి మారుమూల అటవీ గ్రామాల మహిళలను ప్రోత్సహించాలని,నవంబర్ 19వ తేదీలోగా నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెర్ప్ ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను తరచుగా సందర్శించి పిల్లల సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించాలని, పిల్లలకు అందుతున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడి పాఠశాలల ప్రారంభం రోజున ఎగ్ బిర్యానీ పెట్టడం జరుగుతుందని, విద్యార్థులు తల్లిదండ్రులతో హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను అంగన్వాడీలలో కల్పించడం జరుగుతుందని, అద్దె భవనాలలో కొనసాగుతున్న 1000 అంగన్వాడీ కేంద్రాలను సొంత భవనాలలోకి మార్చేందుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని, బడి బయట, మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పురోగతిలో ఉందని, త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం

- జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09**

జిల్లాలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, ఎవరైతే 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఉచిత నెంబర్ 1098 లో సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎల్ ఓ. రామ్మోహన్, డిసిపిఓ ఆనంద్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్ లో ఫాటల్ ఫ్రీ

- మందమరి సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09**

జూన్ –2025 నెలగా మార్చడానికి ఉద్యోగులందరూ రక్షణతో పని చేయాలని జీఎం జి దేవేందర్ కోరారు. సోమవారం వర్క్ షాప్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక భద్రత అవగాహన సదస్సులో జీఎం జి దేవేందర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో సింగరేణి సంస్థలో ఎదో ఒక చోట గనిలో ప్రమాదాలు జరిగి కార్మికుల మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ప్రమాదాల నివారణకే మూడు సంవత్సరాలుగా ప్రతి జూన్ మాసంలో ఫాటల్ ఫ్రీ జూన్ పేరుతో ఉద్యోగుల్లో రక్షణపై అవగాహన పెంచుతామన్నారు. ఉద్యోగుల రక్షణ సంస్థ బాధ్యత అని, ఉద్యోగులు రక్షణతో కూడిన పని చేయాలని, ఉద్యోగుల రక్షణపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని చెప్పారు. రక్షణ అనేది వారి ఇంటి నుంచి ప్రారంభం కావాలని సూచించారు. ఉద్యోగులు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడా లని కోరారు. ఈ కార్యక్రమంలో GM (safety) BPA region, రఘు కుమార్, AGM(E&M) MM ఏరియా, Y వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ , మాటూరి రవీందర్, వర్క్ షాప్ ఇంచార్జ్ వి దూప్ సింగ్, మరియు AITUC వైస్ ప్రెసిడెంట్ భీమనాదుని సుదర్శన్, పిట్ కార్యదర్శులు ప్రభాకర్ శర్మ, మరియు ఏరియా వర్క్ షాప్ అధికారులు దండే సదానందం, EE(E&M),వి.హరికృష్ణ, నాగుల శ్రీనివాస్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన సభ్యులు



**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 09 :**

నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో గల మార్కండేయ ప్రాంగణంలో ఆలయ కమిటీ బాధ్యులు సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని ప్రకృతిని మనం కాపాడితే అదే ప్రకృతి మనందరిని కాపాడుతుందన్నారు. ఇందులో భాగంగా రావి, త్రిదళం, మర్రి, మేడి, కానుక మొక్కలు నాటినట్లు చెప్పారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మార్కండేయ ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 09 :**

నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తా లో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం మహాహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గీతా పారాయణం,లలితా సహస్రనామావళి, చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమం అనంతరం శివరాంపల్లి గంగమణి నారాయణ కుటుంబ సభ్యులు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు. కాగా నారాయణ్ ఖేడ్ పట్టణానికి చెందిన నేచురల్ కర్రీ పాయింట్ ఓనర్ సోమసిద్దు 50 స్టీల్ ప్లేట్లను భక్తుల సౌకర్యార్థం వితరణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం ద్వారా బడి వయసు గల ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండేలా చర్యలు

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09**





ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా తలపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమము ద్వారా బడి వయసు గల ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని దండేపల్లి మండలం కొర్విచెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో పాఠశాల నుండి భీమన్నగూడ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమ విజయవంతానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించడం, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించడం, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవడం, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి ఉట్నూర్ లోని కొమురంభీం కాంప్లెక్స్ లోని వికాసం ప్రత్యేక పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పున:ప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయడం, తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించడం జరుగుతుందని తెలిపారు. నవ సాక్షర భారత్ లో భాగంగా నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని వివరిస్తూ నిరక్షరాస్యులకు చదువు చెప్పడం, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయని విద్యార్థులు ఓపెన్ స్కూలింగ్ ద్వారా చదువు పూర్తి చేసేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ డి.ఆర్.పి. రెడ్డీమల్ల ప్రకాశం, కొండు జనార్ధన్, నలుమాసు సుధాకర్, రావనవేని రవి, గొంటి భూమన్న, ఆర్.శ్రీనివాస్, విజయ్ చందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
- ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సింలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,జూన్9( వెలుతురు):**

మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు– కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు– తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

## లలితాంబికా దేవి విగ్రహ ప్రతిష్టాపన

- విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి
- ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 09 :**



నారాయణఖేడ్ పట్టణంలో మనూర్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించిన లలితాంబికా దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆదివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఆలయ పురోహితులు శ్రీ పంతులు, గురు రాజ్ శర్మలు లలితాంబిక అమ్మవారికి మహా హారతి, లలితా సహస్ర పారాయణ, కుంకుమార్చన, పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ఆశీర్వచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైరాగ్య శిఖామణి అవధూత మహారాజ్, సోమాయప్ప,అంబికా శివయోగి,సంగ్రామ్ మహారాజ్, పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు.

# స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్లకు లైన్ క్లియర్





**అదిలాబాద్, జూన్ 9, ( వెలుతురు)**

తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్కూల్స్ కోసం ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.విద్యార్థులను చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచి.. క్రీడలలో శిక్షణ అందించేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా పాఠశాలలను నిర్వహిస్తోంది. అయితే ఇందులో అడ్మిషన్ కోసం చాలా మంది వెయిట్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు టైమ్ వచ్చింది. తెలంగాణ క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతి ప్రవేశానికి సంబంధించిన ప్రవేశాల ప్రక్రియ షురూ అయింది. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఎంపిక ప్రక్రియ జరగనుంది. సీట్ల వివరాలు హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల కోసం ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. హకీంపేట్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు. కరీంనగర్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు, ఆదిలాబాద్ బాలురు-20 సీట్లు, బాలికలు-20 సీట్లు ఉన్నాయి. అంటే మొత్తం 120 సీట్లలో 60 బాలురకు, 60 బాలికలకు అన్నమాట.ఎంపిక ప్రక్రియ మూడు విధానాల్లో జరుగుతుందని గుర్తుంచుకోవాలి. 16-06-2025 నుంచి 19-06-2025 మధ్య మండల స్థాయి ఎంపిక జరుగుతుంది. 23-06-2025 నుంచి 26-06-2025 మధ్య జిల్లా స్థాయి సెలక్షన్ ఉంటుంది. 01-07-2025 నుంచి 05-07-2025 వరకు రాష్ట్ర స్థాయి ఎంపిక చేస్తారు. ఇందులో ఎంపికైన వారి మెరిట్ ఆధారంగా తీసుకుంటారు.ఫిజకల్ పరీక్షలు(27 మార్కులు) 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బాడీ జంప్, 800 మీటర్ల రన్, 6x10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు. ఈ పరీక్షలు చేస్తారు. ఇందులో ప్రతీదానికి 3 మార్కులు ఉంటాయి. మొత్తం కలిపితే 27 మార్కులు అవుతాయి.

మెడికల్ పరీక్షలు : వయసు ధృవీకరణ, పోస్టర్, బోన్ అబ్ నార్మలిటీస్ పరీక్షలు చేస్తారు. పుట్టిన తేదీలు : 01-09-2016 నుంచి 31-08-2017 మధ్య జన్మించి ఉండాలి. అంటే 8 నుంచి 9 సంవత్సరాల వయసు. ముఖ్యమైన వివరాలు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మొదలైంది. విద్యార్థులు www.tgss.telangana.gov.inలో వివరాలు నమోదు చేసుకోవచ్చు. పరీక్షలు నిర్వహించే ప్రదేశం, తేదీలు, ఇతర వివరాలకు సంబంధిత జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారిని సంప్రదించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# రైతులకు 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం!



**న్యూఢిల్లీ జూన్ 9, ( వెలుతురు)**

దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు.రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది.2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

# ఎయిర్ పోర్టు లో మీడియాపై ప్రభాకర్ రావు అనుచరుల దాడి

**శంషాబాద్ జూన్ 9, ( వెలుతురు)**

మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావు బౌన్సర్లు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మీడియాపై దాడికి పాల్పడ్డారు. ప్రభాకర్ రావు ఎయిర్‌పోర్ట్ నుండి బయటికి వచ్చే సమయంలో 50 మంది తన అనుచరులు వచ్చారు. 15 మంది బౌన్సర్లను పెట్టుకొని మీడియా వారిపై దాడికి పాల్పడ్డారు. ఇమిగ్రేషన్ కార్యాలయంలోనే మూడు గంటలపాటు ప్రభాకర్ రావు వివరాలు అధికారులు తీసుకున్నారు. ఎయిర్ పోర్ట్ నుండి బయటికి వచ్చే సమయంలో ప్రభాకర్ రావును మాట్లాడించే ప్రయత్నం మీడియా చేసింది. అదే సమయంలో ప్రభాకర్ రావు వెంట ఉన్న బౌన్సర్లు మీడియా ప్రతినిధులను నెట్టివేసి దాడికి పాల్పడ్డారు..

# ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే

- అధికా ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు
- ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు




**విజయవాడ,జూన్9( వెలుతురు):**

ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు- పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటు-ంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు- పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు- పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు- పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక హైదరాబాద్, విజయవాడ, విశ్వాఖ పట్టణాల్లో కేంబ్రిడ్స్ తరహా స్కూళ్లలో పుస్తకాలకే ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి కనీస్ 25 వేలు ఖర్చు పెట్టాల్సిం వస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీ- షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు-, కార్పొరేట్ విద్యాసంస్థలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. స్కూళ్లలో మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు- పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు.

కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై విద్యార్థి సంఘాలు ఏటా ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు. అధికారుల తీరు కూడా ఇందుకు కారణంగా చూడాలి. కఠిన నిబంధలు ఉంటే తప్ప వీటిని కట్టడి చేయలేమని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.

# మేఘాలయ హనీమూన్ కేసులో ట్విస్ట్

- భర్త రఘువంశీ హత్యకు భార్యనే కుట్ర
- భార్య సోనమ్‌ను యూపిలో అరెస్ట్ చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ,జూన్9( వెలుతురు):**

భార్యతో కలిసి హనీమూన్ కు వచ్చిన ఇండోర్ వ్యక్తి మేఘాలయలో దారుణ హత్యకు గురైన ఘటనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భార్యనే భర్త హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో అతని భార్యను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. మేఘాలయ డీజీపీ ఇదాషిషా నోంగ్‌రాంగ్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల రాజా రఘువంశీ హత్యకు భార్య సోనమ్ హనీమూన్ సమయంలో హంతకులను నియమించుకుని కుట్ర పన్నారని తెలిపారు. ఇటీ-వల వివాహం చేసుకున్న ఈ జంట మే నెలలో మేఘాలయకు చేరుకుని అక్కడి అందమైన ప్రదేశాలను సందర్శించారు. వారు చివరిసారిగా మే 23న సోహ్రా ప్రాంతంలో కనిపించారు. తర్వాత వారు కనిపించకుండా పోయినట్లు- వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో జూన్ 2న చిరపుంజి సమీపంలోని సోహ్రారిమ్ వద్ద ఉన్న లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. ఆ జంట అదృశ్యమైన రోజున మరో ముగ్గురు వ్యక్తులతో కనిపించారని స్థానిక టూరిస్ట్ గైడ్ పోలీసులకు చెప్పాడు. తర్వాత 17 రోజులుగా కనిపించకుండా పోయిన సోనమ్ ను ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లోని రోడ్డు పక్కన ఉన్న ఓ తినుబండారంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రజా హత్య కేసులో ఏం జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మేఘాలయలో ఇండోర్ జంట అదృశ్యం కేసులో భార్యను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాంతో ఈ కేసు కీలకమలుపు తిరిగింది. కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చి భర్త రాజా రఘువంశీని సోనమ్ చంపించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అయితే తన కుమార్తె అమాయకురాలిని ఆమె తండ్రి దేవీసింగ్ పేర్కొన్నారు. నా కుమార్తెకు ఏ పాపం తెలియదు. నా బిడ్డపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఆమె అలా చేసి ఉండదు. ఇరుకుటుంబాల సమ్మతితోనే వారి పెళ్లి జరిగింది. గాజీపుర్‌లోని రోడ్డుపక్కన ఒక హోటల్ వద్దకు ఆమె చేరుకుంది. అప్పుడు ఏడుస్తూనే ఉంది. అక్కడినుంచి ఫోన్ చేసి, తన లొకేషన్ చెప్పింది. పోలీసులు అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఇంతవరకు నేను నా కుమార్తెతో మాట్లాడలేదు. ఆమె అలా ఎందుకు చేస్తుంది. మేఘాలయ పోలీసులు అబద్ధం చెప్తున్నారు. నా కుమార్తె తనంతటతానుగానే గాజీపుర్‌కు వచ్చింది. ఆమెను మేఘాలయలో అరెస్టు చేయలేదు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నానని వాపోయారు. ఇన్ని రోజులకు తన కుమార్తె ప్రాణాలతో బయటపడినందుకు సోనమ్ తల్లి ఊపిరి పీల్చుకున్నారు. అయితే అల్లుడి హత్య వెనక ఎవరున్నారో తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. అక్కడే వారి ఆచూకీ గల్లంతు కాగా.. 11 రోజులకు రఘువంశీ మృతదేహం బయటపడింది. తాజాగా సోనమ్ ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయింది. ఆమెకు సహకరించిన మరో ముగ్గురిని కూడా అరెస్టు చేసినట్లు- తెలిపారు. రఘువంశీని చంపేందుకు అతడి భార్య సోనమ్ తమకు సుపారీ ఇచ్చినట్లు- నిందితులు విచారణలో వెల్లడించారు. ఆమెకు రాజ్‌కుశ్వాహ్ అనే వ్యక్తితో సంబంధం ఉందని, దాంతో ఆమె తన భర్త హత్యకు కుట్ర పన్నిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సోనమ్ మాకు కాల్ చేసింది. మా సమాచారంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె చాలా భయపడిపోయింది. సోనమ్ లొకేషన్ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇతర అనుమానితుల్ని అరెస్టు చేశారు. ఇక్కడ చాలా తేడా కనిపిస్తోంది. ఆమె చెప్పిన తర్వాతే ఏం జరిగిందనే దాన్ని మేం నమ్ముతాం అని మృతుడి సోదరుడు విపిన్ మీడియాకు వెల్లడించారు.

# కేసీఆర్ పాలనలో సంక్షేమానికి పెద్దపీట

- అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు
- ఇప్పుడు అంతా తారుమారు: వేముల



**నిజామాబాద్,జూన్9( వెలుతురు):**

బిఆర్ఎస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం అని మాజీమంత్రివేము ప్రశాంతరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు తీసాయని అన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలయి ఉంటే ఇవాళ దేశం దశ మారేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు అన్నీ పోయాయని, మళ్లీ పాతరోజులు వచ్చాయని మండిపడ్డారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షిత మంచి నీళ్లు వచ్చేలా చేశామని, దానిని కూడా సక్రమంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యిందని అన్నారు.కేసీఆర్ పాలనలో వృద్ధులు, వికలాంగులకు ఆత్మగౌరవం పెంచారని తెలిపారు. గాంధీ భవన్‌లో కూర్చుంటే కాంగ్రెస్ వాళ్లకు అర్థంకాదని, ఊర్లోకి వచ్చి అవ్వ, తాతలను అడిగితే తెలుస్తుందన్నారు. బీడీ కార్మికులకు ఏ రాష్ట్రంలోనైనా పెన్షన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ సంపద పెంచి పేదలకు పంచారని చెప్పారు. పెద్ద కొడుకులా వృద్ధులకు పెన్షన్లు అందించారని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింట్లో వెలుగులు నిండాయన్నారు. అన్ని కులాలకు సంక్షేమ భవనాలు నిర్మించారని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ ఏర్పడిందన్నారు. కెసిఆర్ తొమ్మిదేండ్లలో 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్య కళాశాలలు తెచ్చామని బీజేపీ నాయకులు అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకుల తీరు సొమ్ము ఒకడిది.. సోకు మరొకడిది అన్నట్లు ఉందని విమర్శించారు. బండి సంజయ్ కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ తెచ్చాడా అని ప్రశ్నించారు. అబద్దాల బీజేపీ నాయకులు బేషరతుగా క్షమాపణలు చేప్పాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే విభజన హామీలను అమలు చేయాలన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలని వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులవి నరం లేని నాలుకలని విమర్శించారు.

**(ఆధ్యాత్మిక చింతన )**

# కనిపించని శక్తి దేవుడు !

**తిరుమల,జూన్9( వెలుతురు):**

దేవుడు విద్యుచ్ఛక్తి లాంటివాడు. విద్యుత్తును ఒకసారి చూపమని అడిగితే ఎవరూ చూపించలేరు. విశాల విశ్వంలో సంభవించే నిరంతర పరిణామాలకు కారణమవుతున్నది, మనిషి మేధ అందుకోలేకపోతున్న అజ్ఞాతశక్తి- ఒకటే. గాలిలోని ప్రాణవాయువు జీవి కళ్లకు కనపడనంత మాత్రాన లేకుండా పోదు. దాన్ని జీవశక్తిగా నమ్ముతున్నప్పుడు జీవులకు ప్రాణం పోస్తున్న ఆ శక్తిని దేవుడనడానికి అభ్యంతరం ఉండకూడదు.దేవుడు లేడనేవారి మనోభావనలను నిరసించి గాయపరచడాన్ని హైందవ సనాతన ధర్మం ఎన్నడూ ఆమోదించలేదు. ఉన్నాడని చెప్పేందుకు తార్కిక వాదనలను వినిపించింది. దేవుడంటే ఎవరేది చెప్పినా వినగల సహనం నేర్పించింది. చార్వాకుడి నాస్తిక వాదాన్ని కించపర చలేదు. ఋషులకిచ్చిన గౌరవమే ఆయనకు ఇచ్చింది. విశ్వమంతా నిండి ఉన్న చైతన్యమంతా దేవుడేనని, అతడు రూపగుణ విశేషాలుండని తనలోనే ఉన్న దివ్య చైతన్యమని, అందులో తానొక అణువులో అణుమా త్రమైనా కాని అంశమని వేదాంతం తెలుసుకొమ్మం టుంది. వేదాంతం అర్థమైతే... దేవుడంటే వెలుగని గ్రహించి- భౌతిక లోకంలో చీకట్లు తనను ఏ రూపంలో వేధిస్తున్నా మనిషి భయపడడు!

## మొదలైన బుజ్జగింపుల పర్వం



**హైదరాబాద్, జూన్ 9, ( వెలుతురు)**

మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలను పార్టీ నాయకత్వం బుజ్జగించే కార్యక్రమాన్ని చేపట్టింది. మంత్రి వర్గ విస్తరణలో పదవులు రాని వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా వారితో మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఇంటికి పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్రవ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ లు చేరుకున్నారు. ఈ దఫా విస్తరణలో సుదర్శన్ రెడ్డికి చోటు దక్కలేదు. సుదర్శన్ రెడ్డి ఇంటికి... దీంతో ఆయనను బుజ్జగించేందుకు సుదర్శన్ రెడ్డి ఇంటికి చేరుకుని నేతలు బుజ్జగిస్తున్నారు. విస్తరణలో తనకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని సుదర్శన్ రెడ్డి కోరుతున్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీ, నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో తనకు అవకాశం కల్పించాలన్న సుదర్శన్ రెడ్డి పేరును పరిశీలనలోకి తీసుకోలేదు. రెడ్డి సామాజికవర్గానికే ఈ విస్తరణలో చోటు దక్కలేదు. దీంతో ఆయనకు నచ్చ చెప్పేందుకు అగ్రనేతలు సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లారు. తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కూడా వీరిద్దరూ భేటీ కానున్నారని తెలిసింది

**మూడు సామాజిక వర్గాలకు..**

మంత్రి వర్గ విస్తరణ జరిగింది. ముగ్గురికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ముగ్గురి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇద్దరు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి, ఒక బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రివర్గంలో చోటు దక్కింది. వీరిలో గడ్డం వివేక్ మాల సామాజికవర్గానికి చెందిన వారు కాగా, అడ్లూరి లక్ష్మణ్ మాదిగ సామాజికవర్గానికి చెందిన వారు. ఇక వెనకబడిన తరగతులకు చెందిన అడ్లూరి లక్ష్మణ్ ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కొత్త మంత్రులకు సంబంధించిన కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు. గడ్డం వివేక్ ఇంగ్లీష్ లోనూ, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

## త్వరలో టన్నెల్ పనులు



**మహబూబ్ నగర్, జూన్ 9, ( వెలుతురు)**

శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదం సంభవించి దాదాపు నాలుగు నెలలు కావస్తుంది. అయితే రెస్క్యూ ఆపరేషన్ ను ప్రభుత్వం నిలిపి వేసింది. శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో రెస్క్యూ ఆపరేషన్ కు బ్రేక్ పడింది.మరో మూడు నెలల వరకూ ప్రమాదం జరిగిన ప్రాంతంలో తవ్వకాలు జరిపే అవకాశం లేదని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు కనీసం మృతదేహాలను కూడా అప్పగించలేని పరిస్థితి తలెత్తింది. ఇప్పటికే శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదం వంద రోజులు దాటిపోయింది. శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదం లో రెస్క్యూ ఆపరేషన్ కు తాత్కాలిక బ్రేక్ అని చెప్పినప్పటికీ ఇక కొనసాగించే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు.మొత్తం ఎనిమిది మంది కార్మికులు శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో చనిపోగా అందులో ఇద్దరి మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయి. మరో ఆరుగురి మృతదేహాలు లభ్యం సాధ్యం కాలేదు. ప్రమాదకరమైన ప్రాంతంలో మృతదేహాలుంటాయని గుర్తించినప్పటికీ అక్కడకు సహాయక బృందాలకు వెళ్లలేక చేతులెత్తేశాయి. దాదాపు మూడు నెలల పాటు నిర్విరామంగా పనిచేసిన సహాయక బృందాలు ఆ తర్వాత తమ వల్ల కాదని చెప్పేశాయి. అందులో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కూడా ఇక మృతదేహాల గాలింపు సాధ్యం కాదని తేల్చి చెప్పడంతో ప్రభుత్వం కూడా దీనిపై నిర్ణయం తీసుకుంది. ఈ ప్రమాదంలో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ఉన్నతాధికారి శివశంకర్ ను నియమించినా ఆయన ఇచ్చిన నివేదిక కూడా అలాగే ఉంది.. ప్రమాదం జరిగిన డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపితే పై కప్పు మళ్లీ కూలుతుందని అధికారులు చెప్పడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నారు. ప్రమాదకరమైన జోన్ లో తవ్వకాలు జరపడం మంచిది కాదని, సేఫ్ కూడా కాదని, కార్మికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని హెచ్చరికలతో నెలరోజులకు పైగానే అక్కడ సహాయక చర్యలు కొనసాగడం లేదు.దీంతో మృతదేహాలను మాత్రం కుటుంబీకులకు అప్పగించలేకపోయారు. కేవలం ఇద్దరిని మాత్రమే అప్పగించారు. అయితే ఇప్పుడు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన ప్రకటన మరోసారి చర్చనీయాంశమైంది. మరోసారి శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ పనులు ప్రారంభిస్తామని, ఈ ఏడాది శాసనసభ సమావేశాల్లోపు వాటిని పూర్తి చేస్తామని, అందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామని చెప్పడంతో మృతదేహాలను వెలికి తీయడంలో బ్రేక్ ఇచ్చిన ప్రభుత్వం మరోసారి ప్రారంభిస్తుందా? లేక టన్నెల్ పనులను అలాగే మొదలు పెడుతుందా? అన్నది తేలాల్సి ఉంది.

## ప్రమాద నివారణకు సహకరించాలి.

- **రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్.**

**గోదావరిఖని జూన్ 9, ( వెలుతురు)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల ట్రాఫిక్ ఏసిపి గా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరము ఆయన ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో రోడ్ల పైన, నగరంలోని ప్రధాన వీధుల్లో వాహనాలధాలు తమ వాహనాలను నిలిపి ట్రాఫిక్ అంతరాయంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. రామగుండం ప్రాంతం నిత్యము రాజీవ్ రహదారి పైన భారీ వాహనాలు రాకపోకలు ఉంటాయని వాహనాలు రద్దీ దృష్ట్యా వాహన యజమానులు డ్రైవర్లు జాగ్రత్త వాహనాలు నడపాలని అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించు కోకుండా వాహనం నడితే జరిమానా విధించబడునని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, బీమా, వాహన పత్రాలు కలిగి కచ్చితంగా ఉండాలని తెలిపారు.

# ఆశను నిరాశ చేసితివా..

**హైదరాబాద్, జూన్ 9, ( వెలుతురు)**

సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అమాత్య స్థానం లభించలేదు. రాములమ్మకు మంత్రదండం సాధ్యం కాలేదు. మొత్తంగా అధిష్టానం ఎవరినైతే ఫిక్స్ చేసిందో వారికి మాత్రమే పదవులు వచ్చాయి. పదవుల మీద ఆశలు పెట్టుకున్న వారికి రిక్త హస్తాలే మిగిలాయి.కాంగ్రెస్ పార్టీలో సిఫారసు రాజకీయాలకు కొదవ ఉండదు. గ్రూపు రాజకీయాలకు అడ్డు ఉండదు. అలాంటి చోట కేబినెట్ విస్తరణలో ఆశావాహులకు కాకుండా పైరవీకారులకు పదవులు లభిస్తాయని అంచనా ఉన్నది. మీడియాకు కొన్ని పేర్లు లీక్ చేసినప్పటికీ.. వారికి పదవులు లభిస్తాయనే స్పష్టత లేదు.. వాస్తవానికి కేబినెట్ విస్తరణ జరుగుతుందని ఎప్పటి నుంచో ప్రచారం మొదలైంది. దీనిపై అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తినకు వెళ్లి వచ్చారు. పార్టీ పెద్దలను కలిశారు. కొన్నిసార్లు ఆయన ఒక్కరు మాత్రమే వెళ్లారు. ఇక అనేక సందర్భాలలో భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, మహేష్ కుమార్ గౌడ్ వంటి వారు వెళ్లారు. ఇలా అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి హస్తిన వెళ్లిన తర్వాత చివరికి.. మంత్రివర్గం విస్తరణ పై ఒక క్లారిటీ వచ్చిందిశ్రీహరి ముదిరాజ్, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవులు లభించాయి. బిసి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు మంత్రి పదవులు ఇవ్వాలని అధిష్టానం పట్టుదలతో ఉండడంతో.. సిఫారసులకు లెక్కలేకుండా పోయింది. వాస్తవానికి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, విజయశాంతికి అవకాశం లభిస్తుందని ప్రచారం జరిగింది. ఎందుకంటే సుదర్శన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉన్నారు. రాజగోపాల్ రెడ్డికి కే సి వేణుగోపాల్ రెడ్డి నుంచి అండదండలు ఉన్నాయి. విజయశాంతికి ఏసిసి అధ్యక్షుడి ఆశీర్వాదాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నప్పటికీ కూడా ఈ ముగ్గురికి పదవులు రాకపోవడం విశేషం. వీరు ముగ్గురు కూడా మంత్రి పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వీరు మాత్రమే కాదు అద్దంకి దయాకర్ కూడా మంత్రి అవతారని ప్రచారం జరిగింది. అద్దంకి దయాకర్ అనుచరులు సోషల్ మీడియాలో విపరీతంగా



ప్రచారం కూడా చేశారు. కాని చివరికి అధిష్టానం తాము అనుకున్న వారికి మాత్రమే పదవులు ఇచ్చింది. అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థానిక నాయకత్వం.. ఆ ముగ్గురికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చినట్టు పేర్కొంది. ఇక డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి రావడం విశేషం. ఆయన తొలిసారిగా డోర్నకల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ముఖ్యమంత్రి దగ్గర పరపతి ఎక్కువ ఉండడంతో.. చివరికి ఉపసభాపతి పోస్టును సాధించారు. తాజాగా ప్రకటించిన మంత్రి వర్గంలో కరీంనగర్ జిల్లా చెందిన ఒక నాయకుడికి పదవి లభించింది. మొత్తంగా ఉమ్మడి కరీంనగర్ నుంచి ముగ్గురు నాయకులకు మంత్రి పదవులు లభించడం విశేషం. ఇక ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బట్టి విక్రమార్క మంత్రులుగా కొనసాగుతున్నారు.. ఇప్పుడు ఈ జాబితాలోకి కరీంనగర్ జిల్లా నాయకులు కూడా చేరిపోయారు. కరీంనగర్ జిల్లా నుంచి శ్రీధర్ బాబు, ప్రభాకర్ తో పాటు లక్ష్మణ్ కు కూడా మంత్రి పదవులు లభించడంతో.. ఖమ్మం తోపాటు కరీంనగర్ కూడా ముగ్గురు మంత్రులతో కొనసాగుతోంది.

# మిడిల్ క్లాస్ ఇంటిని మర్చిపోవడమేనా...



**హైదరాబాద్, జూన్ 9, ( వెలుతురు)**

హైదరాబాద్లో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ ధరలు యువ టెక్కీలకు చుక్కలు చూపిస్తున్నాయి. కొంతమంది సొంత ఇల్లు లేని కారణంగా వివాహాలు కూడా చేసుకోలేకపోతున్నామని బాధపడుతున్నారు. ఇంకొందరు ఇల్లు కొనడం కన్నా ప్లాట్ కొనుక్కోవడం బెటర్ అంటున్నారు.ఒకప్పుడు భారతదేశంలోని మధ్యతరగతికి అఫార్డిబుల్ హౌసింగ్గా గుర్తింపు పొందిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పుడు బాగా సంపాదిస్తున్న టెక్ నిపుణులకు కూడా దడదడలాడిస్తోంది! ఆకాశాన్ని అంటుతున్న ప్రాపర్టీ ధరలు, పెరుగుతున్న కుటుంబ బాధ్యతలు, ఇంటిని సొంతం చేసుకోవాలనే తీవ్రమైన సామాజిక ఒత్తిడి, ముఖ్యంగా వివాహ సంబంధాలను మెరుగుపరచుకోవాలన్న ఉద్దేశాల మధ్య చాలా మంది యువకులకు ఇప్పుడు పరిమిత ఆప్షన్స్ మాత్రమే ఉంటున్నాయి. ఇది అందరిని ఇబ్బందిపెడుతోంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్లో అందుబాటులో ఉన్న గృహాల ఇన్వెంటరీకి, మధ్య ఆదాయ కొనుగోలుదారులు వాస్తవంగా కొనుగోలు చేయగల వాటికి మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండటాన్ని తాజా పరిస్థితులు సూచిస్తున్నాయి. హైటెక్ సిటీకి 40 నిమిషాల దూరంలో ఉన్న బ్రాండెడ్ కాని అపార్ట్మెంట్ల ధరలు కూడా ఇప్పుడు రూ. 1.2-1.5 కోట్లు పలుకుతున్నాయి. ధరలు ఈ స్థాయిలో ఉండటంతో ఇంటిని సొంతం చేసుకోవడం అనేది కేవలం భరించలేని విధంగా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.కొంతమందికి, ప్రాపర్టీని సొంతం చేసుకోవాలనే ఒత్తిడి వ్యక్తిగత పరిణామాలను కలిగి ఉంది. తనకు ఇల్లు లేనందున పెళ్లి సంబంధాలు పోతున్నాయని ఒక వ్యక్తి అంగీకరించారు. భారతీయ వివాహ సంస్కృతిలో సొంతిల్లు ఉండటం అనేది ఒక ముందస్తు అవసరంగా ఎలా మారుతుందో ఇది స్పష్టంగా ప్రతిబింబిస్తుందికొంతమంది యువ కొనుగోలుదారులు ఇప్పుడు ప్లాట్ పెట్టుబడుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇవి సాపేక్షంగా సరసమైనవి, వారికి నచ్చిన విధంగా ఇళ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పిస్తాయిహైదరాబాద్లోని ఒక ప్రొడక్ట్ ఆధారిత కంపెనీలో పనిచేస్తున్న 28 ఏళ్ల సాఫ్ట్వేర్ ఇంజనీర్.. సంవత్సరానికి రూ. 29 లక్షల వార్షిక ప్యాకేజీ ఉన్నప్పటికీ, ఇంటిని సొంతం చేసుకోవడం తనకు ఎలా కష్టంగా మారిందో వివరించాడు. పరిశ్రమ ప్రమాణాల ప్రకారం గౌరవనీయమైన ఆదాయం ఉన్నప్పటికీ, అతను నగరంలో ఇంటిని కొనుగోలు చేయలేకపోతున్నాడట."మా కుటుంబం 20 సంవత్సరాల క్రితం విడిపోయినప్పటి నుంచి నేనే కుటుంబ పోషణ భారాన్ని మోస్తున్నాను. నా ఆదాయంలో దాదాపు సగం నా తోబుట్టువుల చదువుకు, ఇతర ఇంటి ఖర్చులకు వెళుతోంది," అని అతను చెప్పడు. అతని తమ్ముడు, చెల్లి ఇంకా కాలేజీలో ఉండటం, వివిధ బీమా, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు భరించాల్సి ఉండటంతో పొదుపు లేదా ఇంటి పెట్టుబడి కోసం అందుబాటులో ఉన్న ఆదాయం తక్కువగానే ఉంది.

### 'అపార్ట్మెంట్ కొనే బదులు ప్లాట్ కొంటాను'

సరసమైన గృహనిర్మాణ ఆప్షన్ని వెతుకుతున్నప్పుడు ఏదో ఒక సమస్య వస్తోందని సామాజిక మాధ్యమం రెడ్డిట్లో యువ టెకీలు చెబుతున్నారు. హైదరాబాద్కు దాదాపు 100 కి.మీ దూరంలో ఉన్న తన స్వగ్రామంలో కూడా, 1,200 చదరపు అడుగుల సాధారణ ఇంటి ధర దాదాపు రూ. 75 లక్షలు ఉందని ఓ వ్యక్తి చెప్పాడు."ఇది నిరాశ కలిగిస్తోంది," అని అతను అన్నాడు. "ఆ మొత్తానికి, నేను ఒక ప్లాట్ కొని సొంతంగా ఇల్లు కట్టుకుంటాను. కనీసం అప్పుడైనా నాకు భూమి ఉంటుంది, అది కాలక్రమేణా విలువ పెరిగే అవకాశం ఉంది," అని వివరించాడు.అపార్ట్మెంట్లలో పెట్టుబడుల గురించి అతను సందేహం వ్యక్తం చేశాడు. దీర్ఘకాలిక విలువ తగ్గింపును ఉటంకిస్తూ.. "నార్సింగి వంటి ప్రాంతాల్లో 10 ఏళ్ల అపార్ట్మెంట్లు ఎలా ఉంటాయో నేను చూశాను, గోడలపై పగుళ్లు, నీటి లీకేజీలు సాధారణం. నిర్మాణ నాణ్యత నిలబడదు. మీ మొత్తం పొదుపులు బిల్డర్కు వెళతాయి. అది పెట్టుబడి కాదు, అదొక బాధ్యత," అని పేర్కొన్నాడు.ప్రస్తుతానికి, కొనుగోలుదారులు భూమిని కొనుగోలు చేయడం వైపు మొగ్గు చూపుతున్నారు. అది నగరం నుంచి మరింత దూరంగా వెళ్లవలసి వచ్చినా సరే! "నేను రూ. 70 లక్షలు ఖర్చు చేయాల్సి వస్తే, నేను ఒక భూమిని కొని నాకు నచ్చిన విధంగా నిర్మించుకుంటాను. నాకు వంశపారంపర్య ఆస్తి లేదా ఆర్థిక వనరులు లేవు. భవిష్యత్తు కోసం ఏదైనా నిర్మించుకోవడానికి ఇది ఏకైక అవకాశం అనిపిస్తుంది," మరో వ్యక్తి చెప్పుకొచ్చాడు.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ తాజా పరిస్థితితో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్లను బుక్ చేసుకోండని నెటిజన్లు అంటున్నారు.టైర్-1 బిల్డర్తో నిర్మాణంలో ఉన్న ఫ్లాట్ను బుక్ చేసుకోవాలని, ఆర్థిక స్థిరత్వాన్ని సూచించడానికి దానిని ఉపయోగించుకోవాలని, పెళ్లి చేసుకోవాలని, ఆపై అపార్ట్మెంట్ను విక్రయించి డబ్బును తిరిగి పొందాలని నెటిజన్లు సూచిస్తున్నారు."నిర్మాణంలో ఉన్నంత వరకు మీరు రిజిస్ట్రేషన్ ఖర్చులను ఆదా చేసుకుంటారు. ఏకైక ప్రతికూలత.. పాక్షిక పంపిణీపై వడ్డీ. కానీ మీరు 20:80 చెల్లింపు ప్రణాళికను కనుగొంటే, మీరు ఆ 20% డౌన్ పేమెంట్ను ఏర్పాటు చేయగలిగితే అది కూడా తప్పించుకోవచ్చు, ఇది కష్టమే కానీ సాధ్యం చేసుకోవచ్చు," అని ఒక నెటిజన్ సలహా ఇచ్చాడు.

## తెలంగాణ బియ్యానికి బ్రాండింగ్...

**హైదరాబాద్, జూన్ 9, ( వెలుతురు)**

తెలంగాణలో సన్న వడ్ల దిగుబడి అధికంగా ఉంది. దీంతో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. 'తెలంగాణ బ్రాండ్' పేరుతో నాణ్యమైన బియ్యాన్ని మార్కెట్లో విక్రయించాలని డిసైడ్ అయింది. బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి రకాలు మిల్లింగ్ చేసి సొంత బ్రాండ్తో విక్రయించాలని యోచిస్తోంది. సూపర్ మార్కెట్లు, కిరాణా, రేషన్ షాపులలో కూడా వీటిని అందుబాటులో ఉంచనున్నారు. ఏపీఎల్ కార్డుదారులకు మార్కెట్ ధర కంటే కాస్త తక్కువకే ఈ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.తెలంగాణలో రాష్ట్ర అవసరాలకు మించి సన్న వడ్లు ఉత్పత్తి అవుతుండటంతో.. మిగులు ధాన్యాన్ని వినియోగించుకోవడానికి పౌరసరఫరాల సంస్థ వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి నాణ్యమైన బియ్యంగా 'తెలంగాణ బ్రాండ్' పేరుతో మార్కెట్లోకి విడుదల చేయాలని డిసైడ్ అయింది. ముఖ్యంగా బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి అధిక డిమాండ్ ఉన్న సన్నబియ్యం రకాలను మిల్లింగ్ చేసి విక్రయించాలని డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం ఈ రకం బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేసింది.వానాకాలం, యాసంగి సీజన్లలో తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు భారీ మొత్తంలో సన్నధాన్యం చేరింది. యాసంగి పంటతో పోలిస్తే వానాకాలం పంటలో నూకలు తక్కువగా వస్తాయి. దీంతో బియ్యం నాణ్యత మెరుగ్గా ఉంటుంది. ఈ కారణంగానే వానాకాలం వడ్లతో వచ్చిన బియ్యాన్నే 'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఇది రైతులకు మంచి మద్దతు ధర లభించడానికి, అధిక దిగుబడికి ప్రోత్సాహం అందిస్తుందని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణ బ్రాండ్ బియ్యాన్ని కేవలం సూపర్మార్కెట్లు, కిరాణా దుకాణాల్లో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని రేషన్ షాపుల్లోనూ విక్రయించనున్నారు. ప్రస్తుతం ఆహార భద్రత కార్డు (తెల్లకార్డు) ఉన్నవారికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారికి త్వరలో కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏపీఎల్ కార్డుదారులు తమకు అవసరమైన 'తెలంగాణ బ్రాండ్' బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా మార్కెట్



ధరతో పోలిస్తే కాస్త తక్కువకే కొనుగోలు చేసేందుకు వీలు కల్పించనున్నారు. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో పొందడానికి సహాయపడుతుందని అధికారులు భావిస్తున్నారు.'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించే బియ్యానికి ధర ఎంత నిర్ణయించాలన్న విషయంపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న వివిధ సన్నబియ్యం ధరలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. భారత ఆహార సంస్థ (FCI)కి ధాన్యాన్ని విక్రయిస్తే డబ్బులు రావడానికి కనీసం ఆరు నెలల నుంచి ఏడాది వరకు సమయం పడుతుంది. కానీ తెలంగాణ బ్రాండ్తో బియ్యాన్ని నేరుగా విక్రయించడం ద్వారా త్వరగా ఆదాయం పొందవచ్చని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ బియ్యాన్ని విక్రయించేందుకు పౌరసరఫరాల శాఖ విస్తృత ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇది తెలంగాణ బ్రాండ్కు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# చర్చలో అమరావతి ప్రస్తావన ఎందుకు?

- ఇదంతా ముందస్తు వ్యూహం ప్రకారమేనా
- ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్




**విజయవాడ,జూన్9( వెలుతురు):**
న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎవరినీ క్షమాపణ కోరలేదని ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ తెలిపారు. టీవీ చర్చ సందర్భంగా అమరావతిపై అసభ్యంగా మాట్లాడారని, ముందస్తు వ్యూహం ప్రకారమే ఇలా అన్నట్లు అనిపిస్తోందని అన్నారు. చర్చలో ఇలాంటి విషయాలను దూరంగా పెట్టాలని, అలా మాట్లాడే వారి వ్యాఖ్యలను ఖండించాల్సి ఉందన్నారు. కానీ అలా జరగలేదన్నారు. విజయవాడలో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆలపాటి మాట్లాడారు. ఎక్కడో కథనం రావడం.. దానిని కావాలని చర్చలో ప్రస్తావించడం చూశాం. అమరావతిని టార్గెట్ చేసి ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అనిపిస్తోంది. ఈ వ్యాఖ్యలతో కొందరికి బాధ కలిగి ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ ఛానల్‌ను నడుపుతున్న యాజమాన్యం ఎవరో అందరికీ తెలుసు. ఇంత చౌకబారు జర్నలిజం ఎందుకు వచ్చిందో అలోచించాలి. వారి పార్టీ అజెండా కోసం ఈ ఎ÷–లాట్‌ఫామ్‌ను వాడుకుంటున్నారు. ఆంగ్లపత్రిక కథనంలో ఎక్కడా అమరావతి ప్రస్తావన లేదు. చర్చలో ఆ సందర్భాన్ని ఎందుకు జోడించారో వివరణ ఇవ్వాలి. రాజకీయాలు జోడించాల్సిన అవసరం ఎవరికీ లేదని ఆలపాటి పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ సంక్షేమ చట్టాల రద్దు

- రద్దు చేసిన వాటిని పునరుద్ధరించాలి
- కేంద్రానికి జర్నలిస్ట్ సంఘాల నిరసన

**విశాఖపట్టణం,జూన్9( వెలుతురు):**
దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ అన్నారు. ఆయా రెండు చట్టాల రద్దును నిరసిస్తూ ... సోమవారం కలెక్టరేట్ ఎదుట వర్కింగ్ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. అటువంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్ ల పరిస్థితులు దృష్టి లో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయ నీయంగా మారిందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు– వేతనాలు చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని, అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటు–ను తాము ఎప్పటినుంచో స్వాగతిస్తున్నామన్నారు. వీటితోపాటు– అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీ–ల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతిని ధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస రావు,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు,కార్యదర్శి కె. మదన్.చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, జర్నలిస్టు నేతలు వి. శ్రీనివాసరావు, కృష్ణ మూర్తి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కామన్న, కె.వి శర్మ, చక్రి,నాయుడు, సత్య నారాయణ, శ్రీ లత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ

- లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్9( వెలుతురు):**
దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ కొనసాగింది. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తర్వాత మార్కెట్లు పుంజుకున్నాయి. సీఆర్‌ఆర్ తగ్గింపు తదితర నిర్ణయాలు మార్కెట్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ క్రమంలో వారంలోని తొలిరోజైన సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 30–షేర్ల బీఎస్‌ఈ సెన్సెక్స్ 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,369.24 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,669.00 పాయింట్లకు పెరిగింది. చివరకు 256.22 పాయింట్లు పెరిగి 82,445.21 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్లు– పెరిగి.. 25,103.20 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,667 షేర్లు లాభపడగా.. 1,374 షేర్లు పతనమయ్యాయి. రియల్టీ మినహా అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ–, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు జంప్ చేశాయి. బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, జియో ఫైనాన్షియల్, –టె–ంట్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, ఐసీఐసీఐ బ్యాంక్, –టైటాన్ కంపెనీ, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్, ఎటర్నల్ నష్టపోయాయి. బీఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ మునుపటి సెషన్‌లో రూ.451.13 లక్షల కోట్ల నుంచి రూ.455.11 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద రూ.3.9 లక్షల కోట్ల లక్షల కోట్లకు పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ రికార్డు స్థాయిలో కొనసాగింది. ఇండెక్స్ 57,049.50కి చేరుకుని 0.5 శాతం లాభపడింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్, మణప్పురం ఫైనాన్స్, ఎంసీఎక్స్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, లారస్ ల్యాబ్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, నువామా వెల్త్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, బజాజ్ ఫైనాన్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, ఎస్‌బీఐ కార్డ్స్, సిటీ– యూనియన్ బ్యాంక్, నిప్పాన్ లైఫ్, ఎల్‌టీ– ఫైనాన్స్, అనుపమ్ రసాయనన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఎస్‌ఆర్‌ఎఫ్ సహా 170 కంటే ఎక్కువ స్టాక్స్ బీఎస్‌ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి.

# నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్..

- సమాజ పురోగతికి విద్య దోహదం..
- విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు..
- విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా...
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



**విజయవాడ, జూన్9( వెలుతురు):**
పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్‌గా ఎదగాలని సమాజ పురోగతికి విద్య ఎంతో దోహదపడుతుందని, విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా ఉంటుందని, ఉపాధ్యాయులు మార్గదర్శకులై విద్యార్థుల కలల సాకారానికి కృషి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.పదవ తరగతి ఇంటర్ మీడియేట్ –2025 పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర లు పాల్గొని విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో విద్యార్థులకు చదువుపట్ల మరింత ఉత్సాహం ఆసక్తిని కలిగించే విధంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ముఖ్యంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి పథకాలు ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్ ర్యాలీగా కొత్త కొత్త ఆవిష్కరణలతో కేంద్రంగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కేంద్రం నుండి డిజిటల్ ఇండియా, మేకింగ్ ఇండియా వంటి కార్యక్రమాలతో సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కేంద్రంగా చేయాలని 500లకు పైగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వాలు పాఠశాల, కళాశాల విద్యను నిర్వీర్యం చేశాయన్నారు. కొత్త కొత్త పథకాలతో విద్యార్థులకు చదువు పట్ల మరింత ఉత్సాహం, ఆసక్తిని కలిగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు వినూత్న పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇదే ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఐఏఎస్‌లను స్ఫూర్తిగా తీసుకుని పాలసీ మేకింగ్‌లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కలల సాకారమైన స్వర్ణాంధ్ర –2047, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే కల సాకారంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు అన్ని విషయాలలోను అవగాహన కల్పించుకుని సమాజ వికాసానికి పాటుపడాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి పెట్టి దేశంలోనే రాష్ట్రాన్ని, ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్ర భాగాన నిల్పడంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మరింత ప్రోత్సహించి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వినూత్నంగా "షైనింగ్ స్టార్స్" పేరుతో అవార్డులను ప్రాధానం చేయడం అభినందనీయమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక అవసరాలు గల ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారిలోనూ వారి తల్లిదండ్రులలో ఆత్మవిశ్వాసం నింపి గౌరవ భావం కలిగించడం జరిగిందన్నారు. విద్యార్థులలో ప్రతిభతో పాటు పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలైన అధిరోహించవచ్చునన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె అబ్దుల్ కలామ్ లాంటి వారి విజయ గాథలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ, సమాన అవకాశాలు లభిస్తే ఎవరికైనా విజయం సాధించడం సాధ్యమేనని షైనింగ్ స్టార్స్ విద్యార్థులు నిరూపించారు. "ఇది కేవలం ప్రారంభమేనని... విద్యార్థులు తమ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆసరా ద్వారా విద్యార్థులు ఉన్నత విద్య కోసం అడుగులు వేయాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు, వసతులు కల్పిస్తోందన్నారు. పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు ఆర్థికంగా సహకారం అందించేలా పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. వీటిని ఉపయోగించుకుని ఆకాశమే హద్దుగా చేసుకుని కలలను సహకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేజీ నుండి పీజీ వరకు ప్రణాళికతో సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యా సంస్థలలో స్టార్ రేటింగ్‌ను అమలు చేసి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం స్కిల్ డవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దేశంలోనే స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షైనింగ్ అవార్డులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని ఉన్నత విద్యను చదవాలన్న లక్ష్యాన్ని ప్రేరేపిస్తుందన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు. గతంలో విద్య రంగం మూడవ స్థానంలో ఉంటే గత పాలకుల విధానాల వలన 19వ స్థానానికి దిగజారిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గాడితప్పిన విద్య వ్యవస్థను దారిలో పెట్టేందుకు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పరిశోధనాత్మక దృష్టితో ఆలోచన చేయాలన్నారు. సృజనాత్మక ఆలోచనలతో ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగేందుకు ఉపాధ్యాయుల ప్రోత్సహం అవసరమన్నారు. రాష్ట్ర ఘనతను దేశ విదేశాలలో చాటి చెప్పే విధంగా విద్యార్థులు మేదో సంపదను పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళాలన్నారు. అనంతరం ఫలితాలలో అత్యుతమ ప్రతిభ కనపరచి షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఎంపికైన 131 మంది పదవ తరగతి విద్యార్థులు, 43 మంది ఇంటర్ మీడియట్ విద్యార్థులకు 20 వేల రూపాయల నగదు, షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల మార్కులు సాధించడం వెనుక అహర్నిశలు కృషి చేసిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట డైరెక్టర్ జి. ఉమామహేశ్వరరావు, షైనింగ్ స్టార్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- గత ప్రభుత్వం విద్యాశాఖలో అనేక తప్పిదాలు
- చదువులకు పేదరికం అడ్డం కారాదన్నదే లక్ష్యం
- షైనీ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి నారాయణ


**కాకినాడ, జూన్9( వెలుతురు):**
కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నామని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. కాకినాడలోని స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో షైనీ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవానికి మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యాశాఖలో అనేక తప్పిదాలు చేసిందని విమర్శించారు. చదువులకు పేదరికం అడ్డు కాకూడదనేదే తమ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మా నాన్నగారు బస్సు కండక్టర్‌గా పని చేశారని.. ఆయన కేవలం 8వ తరగతి వరకూ మాత్రమే చదువుకున్నారని ఈ సందర్భంగా మంత్రి నారాయణ గుర్తు చేసుకున్నారు. తాను చదివింది కూడా గవర్నమెంట్ స్కూల్లోనేనని ఆయన వివరించారు. హార్డ్ వర్క్ చేసి మంచి ప్రణాళికతో చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని



చేరుకోవచ్చని ఆయన తెలిపారు. 2014 – 19 మధ్య తాను మంత్రిగా ఉన్న సమయంలో 2 వేల మున్సిపల్ స్కూల్స్‌లో కాంపిటీటివ్ పరీక్షలకు కోచింగ్ ఇచ్చామని వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో వాటన్నింటినీ రద్దు చేసిందని చెప్పారు. ప్రైవేట్ విద్యాసంస్థల కంటే బెస్ట్ టీ–చర్లు ప్రభుత్వ స్కూళ్లలోనే ఉంటారన్నారు. ఎందుకంటే.. గవర్నమెంట్ పరీక్షల్లో సెలెక్ట్ కాని వారు ప్రైవేట్ స్కూళ్లకు టీ–చర్లుగా వెళ్తారని ఆయన వివరించారు. ఇదే విధానాన్ని మా నారాయణ విద్యా సంస్థల్లో ఫాలో అవుతున్నామన్నారు. మా నారాయణ విద్య సంస్థల్లో 6 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. 60 వేల మంది డైరెక్ట్ ఉద్యోగులు, మరో 60 వేల మంది ఇండైరెక్ట్ ఉద్యోగులున్నారని చెప్పారు. అయితే 2008 వరకూ ఉమ్మడి ఏపీకి ఐఐటీ– ర్యాంకులు వచ్చేవి కావన్నారు. కానీ ఆ తర్వాత మొదటిసారి నారాయణ విద్యార్థికి దేశవ్యాప్తంగా ఫస్ట్ ర్యాంక్ వచ్చిందని పేర్కొన్నారు. కష్టపడి చదవండి.. అనుకున్న లక్ష్యం సాధించు కోవాలని విద్యార్థులకు మంత్రి నారాయణ సూచించారు. కాకినాడ జిల్లాలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 132 మంది, ఇంటర్‌లో 36 మంది విద్యార్థులకు అవార్డులను మంత్రి నారాయణ ప్రదానం చేశారు. ఒక్కొక్క విద్యార్థికి రూ. 20 వేల నగదు, ప్రశంసా పత్రం, మెడల్‌ను మంత్రి నారాయణ అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా ఉన్నతాధికారులతోపాటు– విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# బాధ్యతలు తీసుకున్న 24 గంటల్లోనే రాజీనామా

**హైదరాబాద్, జూన్9( వెలుతురు):**
భారీ చిత్రాలకు కూడా పర్సంటేజ్ అనే విధానాన్ని తీసుకురావాలని ఎగ్జిబిటర్లు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీనికి నిర్మాతలు ఒప్పుకోవడం లేదు. ఈ పద్ధతిని గనక అమలు చేస్తే తాము తీవ్రంగా నష్టపోతామని వారు వాపోతున్నారు. ఈ వివాదం వల్ల సునీల్ నా రంగ్ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోనే నారంగ్ ఈ నిర్ణయం తీసుకోవడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. " నాకు సంబంధం లేకపోయినా సింగిల్ థియేటర్స్ వివాదంలోకి నన్ను లాగుతున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని" సునీల్ తన అంతరంగీకుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇటీవల బంద్ వార్తలు వచ్చిన నేపథ్యంలో.. దాని వెనుక ఆ నలుగురు ఉన్నారంటూ జరిగిన ప్రచారం కూడా సునీల్ ను కలతకు గురి చేసినట్టు తెలుస్తోంది. ఆ నలుగురిలో సునీల్ కూడా ఉన్నారని ప్రచారం జరిగింది. అది ఆయనను తీవ్రంగా బాధపెట్టిందని సమాచారం.. ఆ వ్యాఖ్యలపై దిల్ రాజు, అరవింద్ లాంటి వాళ్లు రోజుల వ్యవధిలో విలేకరుల ముందుకు వచ్చి తమ వాణి వినిపించినప్పటికీ.. సునీల్ మాత్రం సైలెంట్ అయ్యారు.. ఇక ఇటీవల చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త కార్యవర్గం విలేకరుల సమావేశం నిర్వహించింది. అందులో శ్రీధర్ అనే వ్యక్తి చేసిన వ్యాఖ్యలు సునీల్ ను తీవ్రంగా వేదనకు గురిచేసాయి.. పెద్ద హీరోలను లక్ష్యంగా చేసుకొని శ్రీధర్ ఆరోపణలు చేశారు. శ్రీధర్ చేసిన వ్యాఖ్యల వెనుక సునీల్ ఉన్నారని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో ఏకంగా ఆయన రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీకి తెలియజేశారు.సునీల్ రాజీనామాకు కారణమైన వివాదం ఏపీలో మొదలైంది. జూన్ 1 నుంచి థియేటర్లను మూసివేస్తామని




వార్తలు వచ్చాయి. చిన్న సినిమాలు తక్కువ కాదని.. పెద్ద సినిమాల మాదిరిగానే పర్సంటేజ్ ఇవ్వాలని ఎగ్జిబిటర్స్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ వల్ల సినీ పరిశ్రమ రెండు వర్గాలుగా విడిపోయింది. ఈ వివాదం నేపథ్యంలో సినిమా పరిశ్రమలో పనిచేసే పెద్దలు సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా.. ఎవరికి వారుగా దూరం జరిగిపోయారు.. ఈ వివాదం ఏప్రిల్ 19న ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లాలో మొదలైంది. తూర్పుగోదావరి జిల్లాలోని అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత సత్యనారాయణ ఈస్ట్ గోదావరి జిల్లాలో డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ గా కొనసాగుతున్నారు. ఒక సందర్భంలో థియేటర్లను బంద్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తొలిసారిగా వ్యాఖ్యానించారు. అది కాస్త చినికి చినిగి గాలి వానలాగా మారింది. చివరికి నైజాం దాకా విస్తరించింది.. నైజాం ఏరియాకి గుండెకాయ లాంటి హైదరాబాదులో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లు ను ఒక వేదిక బతుకు తీసుకొచ్చి చాంబర్ ఆఫ్ కామర్స్ అనేక సందర్భాల్లో చర్చలు జరిపింది. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. ఒకానొక దశలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్స్ మధ్య విపరీతమైన గొడవలు వచ్చాయి. దీని అందరికి కారణం పర్సంటేజ్, రెంట్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఎగ్జిబిటర్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని.. దానికోసం ఒక కమిటీని నియమిస్తామని చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మే 24 లో సమావేశం నిర్వహించి చర్చలు కూడా జరిపింది.. ఇక ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఒక లేఖ వచ్చింది. దీంతో మే 25, మే 26న అల్లు అరవింద్, దిల్ రాజు వరుసగా విలేకరుల సమావేశాలు నిర్వహించి తమ వివరణ ఇచ్చుకున్నారు.." ఆ నలుగురిలో మాకు స్థానం లేదు. అసలు అందులో మేము లేము. పవన్ కళ్యాణ్ సినిమా ఎవరు అడ్డుకుంటారు. అడ్డుకునే స్థాయి ఎవరికి ఉంది" అని వారి వ్యాఖ్యానించారు.. అయితే థియేటర్ల నిర్వహణ వ్యయం అంతకంతకు పెరగడం.. ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోవడం.. ఓటిటికి వెంటనే సినిమాలు వచ్చేయడం వల్ల తమకు నష్టం జరుగుతోందని థియేటర్లో ఓనర్లు చెబుతున్నారు. అయితే థియేటర్ ఓనర్ల సమస్యలు గాలికి వెళ్ళగా.. సినిమా పరిశ్రమలోని పెద్దలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఈ సమస్యలు 40 రోజులుగా సాగుతున్న వ్యవహారంలో తెరపైకి వచ్చినప్పటికీ.. పరిష్కార మార్గం మాత్రం కాన రాలేదు.. అప్పటికి దిల్ రాజు చెప్పినట్టుగానే.. ఫలు దఫాలుగా జరిగిన చర్చలు ఎటువంటి ఫలితం లేకుండానే అర్ధాంతరంగా ముగిసిపోవడం విశేషం.. థియేటర్ లలో ప్రేక్షకులు సినిమా చూపించేలాగా పరిస్థితులు కనిపించడం.. సినిమాల బడ్జెట్ ను నియంత్రణలో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యలను పరిష్కరించడానికి సాధ్యమవుతుంది. లేకుంటే నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు జుట్లు జట్లు పట్టుకొని కొట్టుకునేదాకా వస్తుంది.

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema




## డెహ్రాడూన్ చేరుకున్న చిరంజీవి అనిల్ రావిపూడి టీం

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇప్పటికే బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తున్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేశాడు. విశ్వంభర మూవీ విడుదలకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో చిరంజీవి నటిస్తున్న మెగా 157 ప్రాజెక్ట్ కూడా సెట్స్‌పైకి వెళ్లింది. ఇప్పటికే ఓ షెడ్యూల్ పూర్తయినట్టు- వార్తలు కూడా వచ్చాయి. తాజాగా చిరంజీవి అనిల్ రావిపూడి టీం డెహ్రాడూన్‌లో ల్యాండ్ అయింది. మెగా 157 నెక్ట్స్ షెడ్యూల్ డెహ్రాడూన్‌లో ప్లాన్ చేసింది అనిల్ రావిపూడి టీం. ఎప్పుడో మొదలైన విశ్వంభర కోసం చాలా కాలంగా ఎదురుచూస్తూ నిరాశలో ఉన్న అభిమానులలో అనిల్ రావిపూడి జెట్‌స్పీడ్‌లో మెగా 157 మూవీ షూటింగ్ కొనసాగిస్తూ ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి ఈ చిత్రంలో తన రియల్ లైఫ్ నేమ్ శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. .

## నెట్టింట పాపులర్..మన సీత

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు- స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పుడు ట్రెండింగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పుడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అనే అరుదైన ఘనత సాధించింది.



## అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్

### రాజకీయ, సినీ ప్రముఖుల హాజరు



అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో సందడిగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలను 'అన్నపూర్ణ స్టూడియోస్' సంస్థ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. అఖిల్- జైనబ్ వివాహం ఈ నెల 6న శుక్రవారం నాగార్జున నివాసంలో జరిగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు దంపతులు, కోలీవుడ్ హీరో సూర్య, డైరెక్టర్ వెంకీ అట్లూరి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. మరికొందరు సినీ ప్రముఖులతోపాటు- రాజకీయ నాయకులు, క్రీడాకారులు విచ్చేశారు. హైదరాబాద్ నగరంలో పుట్టి పెరిగిన జైనబ్ పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. థియేటర్ ఆర్టిస్ట్‌గా, పెయింటర్‌గానూ ఆమెకి మంచి పేరుంది. పలు దేశాల్లో ఆమె తన పెయింటింగ్స్‌తో ప్రదర్శనలు నిర్వహించారు. ఆమె సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ కూడా! కొన్నేళ్లుగా అఖిల్... జైనబ్ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ ఇద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు.

## మణిరత్నంతో సినిమా చేయాలని ఉంది: అమీర్ ఖాన్



తరచు వార్తల్లో నిలిచే బాలీవుడ్ స్టార్ హీరోలో అమీర్ ఖాన్ ఒకరు. హింది తో పాటు తెలుగు, తమిళం భాషలోనే కాకుండా దక్షిణాదిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన. విభిన్న కథలు, విభిన్న పాత్రలతో ఆడియన్స్‌ని అలరిస్తూ ఉంటారు. ప్రస్తుతం 'సితారే జమీన్ పర్ ' అనే చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రజంట్ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాజాగా తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. 'సౌత్‌లో నాకు మణిరత్నం సినిమాలు అంటే చాలా ఇష్టం. ఆయన మంచి విజనరీ. ఎలాంటి సినిమాలను అయినా చాలా బ్యాలెన్స్ చేయగలరు.. చెన్నై వెళ్ళినప్పుడల్లా ఆయనను కలుస్తుంటాను. ఎన్నో సార్లు మేమిద్దరం కలిసి పని చేయాలని అనుకున్నాం కానీ ఏదో ఒక అడ్డంకి వచ్చేది. ఓ సారి మా ఇద్దరి కాంబోలో 'లజో' అనే మూవీ కూడా అనుకున్నాం. కానీ, అనుకోని కారణాలతో అది చేయలేకపోయాం. కానీ ఎన్నటికైనా మణిరత్నం గారితో మూవీ చేయాలని ఉంది. అది భవిష్యత్‌లో నెరవేరుతుందనే ఆశ నాకుంది. ' అంటూ అమీర్ ఖాన్ మణిరత్నం గురించి క్రేజీ కామెంట్స్ చేశాడు. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

## రాజమౌళి మూవీలో విలన్ పాత్ర


### సున్నితంగా తిరస్కరించిన విక్రమ్

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ లో రాజమౌళి- మహేశ్ ప్రాజెక్ట్ ఒకటి. భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో అగ్ర తారలు ఇందులో భాగం కానున్నారు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఏంటంటే.. తమిళ స్టార్ హీరో విక్రమ్ న్ను ఈ చిత్రంలో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన నో చెప్పారని సమాచారం. విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్లు- తెలుస్తోంది. ప్రజంట్ ఈ వార్త వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతున్నప్పటికీ. ఇంతవరకు ఈ మూవీలోని ఒక్క పాత్రకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్.మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు- కూడా ఇటీ-వల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగు పెట్టనున్నట్లు- ప్రచారం. ప్రజంట్ మాధవన్ కూడా డిఫరెంట్ కం-టె-ంట్‌ను ఎంచుకుంటు మంచి మంచి సినిమాలు సిరీస్‌లో నటిస్తూ ఫామ్ లోనే ఉన్నారు. కానీ దీని గురించి కూడా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.



## కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే - అవికా గోర్

యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటివల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టైజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్ధతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.



## నీ ప్రేమ నిరంతర ప్రయాణం

### విఘ్నేష్‌కు విషెస్ చెప్పిన నయనతార

కోలీవుడ్ రొమాంటిక్ కపుల్స్‌లో లేడీ సూపర్ స్టార్ నయనతార, దర్శకుడు విఘ్నేశ్ శివన్ జంట ఒకటి. సుమారు ఏడేండ్ల పాటు- ప్రేమించుకున్న వారు పెద్దల అంగీకారంతో వివాహ బంధంతో ఒకటయ్యారు. పెళ్లైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రుల య్యారు. ఇక నేడు ఈ జంట మూడో పెళ్లిరోజు. ఈ సందర్భంగా విఘ్నేశ్ శివన్‌కు నయన్ సోషల్ మీడియా ద్వారా స్పెషల్‌గా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపింది. విఘ్నేశ్‌పై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ.. క్యూట్ ఫొటోలను కూడా పంచుకుంది..ఒకరిపై ఒకరు అంతగా ఎలా ప్రేమ చూపుతారే? ఇది ఎప్పటికీ సమాధానం దొరకని ఆశ్చర్యపరిచే విషయం. కానీ.. నీ రూపంలో దానికి నాకు సమాధానం దొరికింది. నీ ప్రేమను వర్ణించడానికి నాకు మాటలు చాలవు. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు. ఇద్దరిగా ప్రారంభమైన మన ప్రయాణం నలుగురుగా మారింది. ఇంతకు మించి కోరుకోవడానికి ఏముంది. స్వచ్ఛమైన ప్రేమ ఎలా ఉంటుందో నువ్వు నాకు చూపించావు. నా జీవిత భాగస్వామికి పెళ్లి రోజు శుభాకాంక్షలు' అంటూ నయనతార శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అవి చూసిన నెటిజన్లు నయన్-విఘ్నేశ్ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు.



# వెలుతురు

రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

మంగళవారం 10 జూన్ 2025


## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ



**తిరుమల,జూన్9( వెలుతురు):**
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కదగ్గర పడడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో అన్ని కంపార్ట్‌మెంట్స్ పూర్తిగా నిండిపోయి.. వెలుపల క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. సోమవరం కూడా రద్దీ కొనసగింది. 88,257 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 45,068 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.68 కోట్లు- అని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఓవైపు వేసవి సెలవులు ముగింపుకు రావడం, మరోవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు- భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లను టీ-టీ-డీ అరేంజ్ చేస్తోంది. ఇటీ-వల కాలంలో మెట్ల మార్గం, రోడ్డు మార్గాల్లో పులులు సంచరిస్తుండడంతో.. భక్తులు రక్షణ కోసం టీటీడీ, ఫారెస్ట్, పోలీసుల అధికారులు చర్యలు తీసుకుంటు-న్నారు.

## కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ




**హైదరాబాద్,జూన్9( వెలుతురు):**
భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

## ముంబైలో ఘోర విషాదం

- పట్టాలు దాటుతుండా ఐదుగురు దుర్మరణం



**ముంబై,జూన్9( వెలుతురు):**
రైలులో నుంచి జారీ పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ముంబయి లోకల్ ట్రైన్ లో చోటు-చేసుకుంది. సోమవారం ముంబయి లోకల్ ట్రైన్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది. ముంబైలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుండి పడి ఐదుగురు ప్రయాణికులు మరణించారని రైల్వే అధికారులు తెలిపారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్, కసారా లోకల్ ఒకదానికొకటి దాటుతున్న సమయంలో ముంబ్రా-దివా రైల్వే స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. రద్దీ కారణంగా పలువురు ప్రయాణికులు జారీ పట్టాలపై పడటంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**అమరావతి,జూన్9( వెలుతురు):**




అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే అని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. సాక్షి మీడియాలో రాజధాని మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని పేర్కొన్నారు. అమరావతికి కులం, మతం ఆపాదించడం సరికాదన్నారు. ఇక్కడి ఆడవాళ్లు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజధాని కోసం భూములు ఇవ్వడమే వాళ్లు చేసిన తప్పా?అని నిలదీశారు. వాక్ స్వాతంత్య్రం పేరుతో మహిళలను నోటికొచ్చినట్లు- మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి రైతులు సాక్షి మీడియాను ఏమైనా అన్నారా? వాళ్లు మళ్లీ రోడ్డెక్కే పరిస్థితిని సాక్షి మీడియా కల్పించింది. అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం కొమ్మినేనికి కొత్తేం కాదు. గతంలోనూ అనేకసార్లు ఇలాగే చేశారు. మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావులో పశ్చాత్తాపం లేదు. ఇంతవరకు మహిళలకు క్షమాపణ కూడా చెప్పలేదని రాయపాటి శైలజ అన్నారు.

# టీవీ చర్చలో మహిళలపై అసభ్య విమర్శలు

- యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం
- మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన



**విజయవాడ,జూన్9( వెలుతురు):**
టీవీ చర్చలో అమరవాతి మహిళలను వేశ్యలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు.



ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

# కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

- అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

**న్యూఢిల్లీ,జూన్9( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్



వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

## సోనమ్‌కు వివాహేతర సంబంధం

- సుపార్టీ ఇచ్చి భర్త హత్యకు ప్లాన్
- మేఘాలయ పోలీసులు వెల్లడి

**ఇండోర్,జూన్9( వెలుతురు):**
మేఘాలయా మర్డర్ కేసులో కొత్త కోణం బయటకు వచ్చింది. ఇండోర్‌కు చెందిన కొత్త జంట .. హనీమూన్‌కు వెళ్లి గల్లంతయన విషయం తెలిసిందే. భర్త రాజా రఘువంశీనీ .. భార్యే హత్య చేయించినట్లు మేఘాలయా పోలీసులు చెబుతున్నారు. సోనమ్‌కు



వివాహేతర సంబంధం ఉందని, దాని వల్ల ఆమె కాంట్రాక్టు హంతకులతో భర్తను హత్య చేయించి ఉంటుందని మేఘాలయా పోలీసులు పేర్కొన్నారు. రఘువంశీ, సోనమ్‌లు మే 23వ తేదీన చిరంపుంజి వద్ద మిస్సైయ్యారు. వారం రోజుల తర్వాత రాజా మృతదేహాన్ని ఓ లోయలో గుర్తించారు. కానీ సోనమ్ కోసం వేట కొనసాగింది. వారం తర్వాత ఆమె తన స్వంత ఊరిలో ప్రత్యక్షమైంది. రాజా రఘువంశీ మర్డర్‌కు వివాహేతర సంబంధమే కారణమని మేఘాలయా పోలీసులు నమ్ముతున్నారు. బాయ్‌ఫ్రెండ్ రాజ్ కుశ్వాతో కలిసి భర్త మర్డర్‌కు ఆమె ఎ÷-లాన్ చేసిందన్నారు. కానీ కేసు వత్తిడి వల్ల జూన్ 8వ తేదీన వాళ్లు సరెండర్ అయినట్లు- పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో సోనమ్ భాయ్‌ఫ్రెండ్ రాజ్ కుష్వా గురించి బాధిత కుటు-ంబీకులు మౌనం వీడారు. సోనమ్ వద్ద రాజ్ పనిచేసేవాడని, వాళ్లు ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడుకునేవాళ్లు అని రఘువంశీ సోదరుడు విపుల్ పేర్కొన్నారు. కానీ రాజ్ కుష్వాను ఎప్పుడూ చూడలేదని, కేవలం అతని గురించి విన్నట్లు- విపుల్ తెలిపాడు. బహుశా రఘువంశీ మర్డర్ కేసులో సోనమ్ పాత్ర ఉండి ఉంటు-ందని విపుల్ తెలిపారు. కొత్త జంట ముందుగా గౌహతిలోని కామాఖ్యా ఆలయానికి వెళ్లాలని ఎ÷-లాన్ చేశారు. కానీ ఎ÷-లాన్‌ను మార్చుకుని ఎందుకు మేఘాలయా వెళ్లారో తెలియదని విపుల్ తెలిపాడు. హనీమూన్‌కు వెళ్లిన జంట అదృశ్యమైనా.. సోనమ్ ఎలా బ్రతికి ఉందన్న దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మే 11వ తేదీన రాజా, సోనమ్‌లు పెళ్లి చేసుకున్నారు. మే 20వ తేదీన వాళ్లు హనీమూన్‌కు వెళ్లారు. ఆ తర్వాత రోజు వాళ్లు షిల్లాంగ్‌లో కనిపించారు. మే 23వ తేదీన పాపులర్ పిక్నిక్ స్పాట్‌కు వెళ్లారు. జూన్ రెండో తేదీన రఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అక్కడ ఓ మచ్చుకత్తి దొరికింది. కానీ జూన్ 8వ తేదీ వరకు సోనమ్ ఆచూకీ చిక్కలేదు. చివరకు యూపీలో ఓ దాబా వద్ద ఆమెను పట్టుకున్నారు.

## జర్నలిస్టు కృష్ణంరాజుపై చర్యలు తీసుకోండి

- విజయవాడ సిపికి ఎన్డీఏ మహిళా నేతల ఫిర్యాదు

**విజయవాడ,జూన్9( వెలుతురు):**



విజయవాడ పోలీసు కమిషనర్‌ని ఎన్డీఏ కూటమి మహిళా నేతలు సోమవారం కలిశారు. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజుపై సీపీకి ఫిర్యాదు చేశారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని మహిళలను అభ్యతరకరంగా ధూషించిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సీపీకి వినతి పత్రం ఇచ్చారు. సీపీని కలిసిన వారిలో టీడీపీ ఏపీ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా, బీజేపీ మహిళా నాయకురాలు బొడ్డు నాగలక్ష్మి, జనసేన నుంచి రవి సౌజన్య, కూటమి మహిళా నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నేతలు మీడియాతో మాట్లాడారు. రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. రైతులు చేసిన త్యాగానికి ఈ రోజు కృష్ణంరాజు, కొమ్మినేని మాటలు చాలా దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షి డిబేట్‌లో రాజధాని అమరావతి మహిళల గురించి అభ్యతరకరంగా మాట్లాడారని వాపోయారు. కృష్ణంరాజు, కొమ్మినేని అలా మాట్లాడటం సరికాదని చెప్పారు. సాక్షి మీడియాకి మొదటి నుంచి రాజధాని అమరావతిపై ఒక చిన్న చూపు ఉందని మండిపడ్డారు. రైతులు చేసిన త్యాగం మరువకూడదని చెప్పుకొచ్చారు కూటమి మహిళా నేతలు. ఆ రాజధాని ప్రాంతంలోనే వైఎస్ భారతిరెడ్డి కూడా ఉన్నారని.. ఇప్పటి వరకు సాక్షి మీడియా ఎందుకు ఖండించలేదని కూటమి మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలోని మహిళల గురించి ఈ విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్టు చేశారని..కృష్ణంరాజుని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేస్తామని విజయవాడ పోలీసు కమిషనర్ అన్నారని తెలిపారు. జగన్ తమ రాజధానిలో మీ భార్య, పిల్లలు కూడా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోని మాట్లాడాలని అన్నారు. జగన్ ఎలా మాట్లాడాలో మంత్రి లోకేష్‌ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. సాక్షి మీడియా చైర్మన్‌గా వ్యవహారిస్తున్న భారతిరెడ్డి ఇప్పటివరకు ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని కూటమి మహిళా నేతలు ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థత

- మూలపెద్దమ్మ దేవరలో కళ్లు తిరిగి పడిపోయిన అఖిల



**నంద్యాల,జూన్9( వెలుతురు):**
ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థతకు గురయ్యారు. స్పృహ తప్పికిందపడిపోయారు. ఆ వివరాల్లోకి వెళితే.. అఖిల ప్రియ దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన మూల పెద్దమ్మ దేవరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుడ దీపాన్ని మోశారు. గరుడ దీపం మోసిన తర్వాత ఆమె అస్వస్థతకు గురయ్యారు. బీపీ కారణంగా స్పృహ తప్పిపడిపోయారు. ఆమెను వెంటనే అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. భూమా అఖిల ప్రియ అస్వస్థతకు గురయ్యారని తెలియటంతో టీ-డీపీ శ్రేణులు భారీగా ఆస్పత్రికి చేరుకున్నారు. డబ్ల్యూ గోవిందిన్నె మూల పెద్దమ్మ దేవరకు జిల్లాలో ఎంతో విశిష్టత ఉంది. 11 ఏళ్ల తర్వాత ఇప్పుడు దేవర జరుగుతోంది. ఆదివారం నుంచి దేవర మొదలైంది. మొత్తం మూడు రోజుల పాటు- దేవర జరగనుంది. 8వ తేదీ దేవీ ఉత్సవం జరిగింది. ఈ రోజు(సోమవారం) గండదీప పూజలు జరిగాయి. 10వ తేదీన.. అంటే మంగళవారం ఎల్లమ్మ పూజలు జరుగుతాయి. ఎల్లమ్మ పూజలతో దేవర ముగుస్తుంది. దేవర నేపథ్యంలోనే గోవిందిన్నే జన సంద్రంగా మారింది. బంధుమిత్రులతో గ్రామంలోని ఇళ్లు కళకళలాడుతున్నాయి.

## సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

- నేడు బోధన్ బంద్‌కు పిలుపు

**బోధన్,జూన్9( వెలుతురు):**
నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com